పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..!



- అలరించిన చిన్నారుల శ్రీకృష్ణ, గోపిక, రుక్మిణి వేషధారణలు..
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు..
- ఉత్తమ వేషధారణలకు చిన్నారులకు బహుమతులు ప్రధానం..
- ఉట్టి కొట్టే కార్యక్రమంతో సందడిగా మారిన వేడుకలు.."
- భారీగా పాల్గొన్న భక్తులు, స్థానిక ప్రజలు..

-6 లో

# భద్రాచలం నుంచి ములుగు వరకు'పోలవరం' ముంపు ముప్పు

## ఏపీకే కేంద్ర జలసంఘం వత్తాసు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావం గురించి శాస్త్రీయంగా అంచనా వేయకపోవడంతో తెలంగాణలోని గోదావరి తీరప్రాంతంలో ఇళ్లు మునిగే ప్రమాదం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయన పర్యటించారు. భద్రాచలం శ్రీరామాలయంలో చేపట్టిన బృహత్తర అభివృద్ధి ప్రణాళిక పనులను పరిశీలించిన ఆయన రాములవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... "సోనియాగాంధీ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విభజన జరిగింది. తర్వాత చోటుచేసుకున్న పరిణామాలతో ఖమ్మం జిల్లాలోని 7 మండలాలతోపాటు భద్రాచలాన్ని ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ధ్యాస పెట్టకనో.. అప్పటి కేంద్ర ప్రభుత్వంతో లాలూచీనో.. అంతర్గత ఒప్పందాలతోనో.. ఈ గ్రామాలను వదులుకోవడం బాధాకరం. ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వరద ఉన్నప్పటికీ ప్రస్తుతం పోలవరం ఎగపోటు గోదావరిపై స్పష్టంగా కనిపిస్తోంది. భవిష్యత్తులో 20-25 అడుగుల వరద అధికంగా నమోదయ్యే వీలుంది. ఇదే జరిగితే భద్రాచలం నుంచి ములుగు వరకు గోదావరి పరీవాహక ప్రాంతాలకు ముంపు తప్పదు. గతంలోలా 20-30 లక్షల క్యూసెక్కుల వరదొస్తే ఊహించని నష్టం సంభవిస్తుంది. ఈఏడాది ఏడెనిమిది లక్షల క్యూసెక్కుల వరదకే మూడో ప్రమాద హెచ్చరిక జారీచేయాల్సి వచ్చింది. కేంద్ర జలసంఘం చేపట్టిన సర్వేలో ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి పరిస్థితులను

-6 లో



# చిన్ని కృష్ణయ్య..! బుజ్జి గోపికమ్మ..!

బాలకృష్ణుల సందడి.. చూడముచ్చటగా చిన్నారుల వేషధారణ..!

- తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..
- శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన కృష్ణాలయాల్లో ప్రత్యేక అలంకరణలు..
- చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..
- కృష్ణాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించిన భక్తులు..
- పలు పాఠశాలల్లో మురిపాల చిన్ని కృష్ణయ్యలు, బుజ్జి గోపికమ్మలు..
- చిన్నారుల కోసం ఉట్టి కొట్టే కార్యక్రమాలు, కృష్ణలీలల ప్రదర్శనలు అద్భుతం..

-4లో



## సమ్మక్కసాగర్‌కు నిరభ్యంతర పత్రం ఇవ్వండి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి వీలైనంత త్వరగా నిరభ్యంతర పత్రం(ఎన్వోసీ) ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్‌ని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. దిల్లీలో శుక్రవారం ఆయనతో ఉత్తమ్ భేటీ అయ్యారు. 'బ్యారేజీ కారణంగా ఛత్తీస్‌గఢ్‌లో చోటుచేసుకునే ముంపు, పునరావాస సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ముంపు ప్రభావిత కుటుంబాలకు అన్యాయం జరగకుండా, నిబంధనల ప్రకారం ఇళ్లు, స్థలాలు, భూములకు పరిహారం అంచనా వేసి పూర్తిగా చెల్లిస్తాం. అవసరమైతే ఆ నిధులను ముందుగానే చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ ప్రాజెక్టుకు 2020లో పర్యావరణ అనుమతి లభించింది. 2021లో డీపీఆర్‌ను కేంద్ర జల సంఘానికి అందించాం. పలు సాంకేతిక అనుమతులు మంజూరైనా ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్వోసీ రాకపోవడంతో అంతర్రాష్ట్ర అంశాల పరిశీలన నిలిచిపోయి ఉంది. బ్యారేజీలో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసేందుకు ఎన్వోసీ కీలకంగా ఉంది. బ్యారేజీ వెనుక జలాలతో ఏర్పడే ముంపుపై అధ్యయనానికి రూ.9.88 కోట్లను ఈ ఏడాది ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు తెలంగాణ చెల్లించింది' అని ఛత్తీస్‌గఢ్ సీఎంకు ఉత్తమ్ వివరించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

- కేటీఆర్ ఆదేశాలతో మాదాపూర్ ఖానామెట్‌లో వంటావార్పు కార్యక్రమం..
- మహిళలకు నెలకు రూ.2,500 హామీ ఏమైందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రశ్న..
- కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్‌లో తులం బంగారం ఎక్కడ..?
- విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి, పేదలకు ఇళ్ల హామీల అమలుపై డిమాండ్..
- హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం సాగిస్తుంది..
- మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం..






# హామీలిచ్చి..! చేతులెత్తేసిన కాంగ్రెస్..!

-5 లో

బీఆర్ఎస్ పోరుబాట.. వంటావార్పులో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద..

## అంగీకారంతో భూములిచ్చినవారికి 'పునరావాసం' కల్పించండి

### మల్లన్నసాగర్ భూసేకరణపై తీర్పు వెలువరించిన హైకోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిమిత్తం జీవో 123 కింద పరస్పర అంగీకారంతో భూములిచ్చిన వారికి పునరావాసం, పునర్నిర్మాణ ప్రయోజనాలను నిరాకరించరాదని హైకోర్టు స్పష్టంచేసింది. సవరణ జీవో 214 కింద ఒప్పందం ద్వారా లావాదేవీలు పూర్తయ్యాయని, పత్రాల మార్పిడి జరిగి అంగీకారపత్రాలు సమర్పించారన్న కారణంగా పునరావాస ప్రయోజనాలను తిరస్కరించరాదంటూ తీర్పు వెలువరించింది. జీవో 123 కింద భూములను తీసుకున్న ప్రభుత్వం భూసేకరణ చట్టంలోని పునరావాస, పునర్నిర్మాణ పథకం కింద ప్రయోజనాలు కల్పించకపోవడాన్ని సవాలు చేస్తూ సిద్దిపేట జిల్లా తొగుట మండలం ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన టి.బాలామణి, మరికొందరు వేర్వేరుగా 2017లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌లపై జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి ఇటీవల విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది


-6 లో

ఓ ప్రైవేటు పాఠశాలలో చిన్ని కృష్ణులు.. చిన్ని గోపికమ్మలు..



# చిన్ని కృష్ణయ్య..! బుజ్జి గోపికమ్మ..!

## బాలకృష్ణుల సందడి.. చూడముచ్చటగా చిన్నారుల వేషధారణ..!



గోపికమ్మ వేషధారణ లో చిన్నారి కొలిశెట్టి వేధాన్షి..



కృష్ణుడి వేషధారణ లో.. చిన్నారి ఆరాధ్య..



చిన్ని కృష్ణుడు, గోపికమ్మ వేషధారణలో.. ఆరాధ్య- వేధాన్షి..

హైదరాబాద్ బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 4: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా భక్తి సందడి నెలకొంది. కృష్ణుడి జన్మవృత్తాంతాన్ని స్మరించుకుంటూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారుతెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.. వివిధ పాఠశాలలు, ఇళ్ళలో బుడిబుడి నడకలు నేర్చుకునే చిన్నారులకు చిన్ని కృష్ణయ్యలు.. బుజ్జి గోపికమ్మలుగా వేషధారణలు ముచ్చటగా ఉన్నాయి.. జన్మాష్టమి వేడుకల్లో చిన్నారుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ముస్తాబై సందడి చేశారు. నెమలి పింఛం, వేణువు, పసుపు రంగు పంచెతో చిన్నికృష్ణయ్యలు మురిపించగా..రంగురంగుల లంగాఓణీలతో బుజ్జి గోపికమ్మలు చూపరులను ఆకట్టుకున్నారు. చిన్నారుల ముద్దుముద్దు హావభావాలుకృష్ణతత్వాన్ని ప్రతిబింబించే వేషధారణలు తల్లిదండ్రులను, సందర్శకులను అలరించాయి.పాఠశాలల్లో కృష్ణలీలలు పలు పాఠశాలల్లో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలో పాల్గొనడంతో పాటు కృష్ణుడి బాల్యలీలలు, గోపికలతో కృష్ణుడి అనుబంధం, గోవర్ధనగిరి ఎత్తిన ఘట్టం తదితర ఇతివృత్తాలపై నృత్య, నాటికలు ప్రదర్శించారు. 'మఖన్‌చోర్' కృష్ణుడి బాల్యచేష్టలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపాయి..

### శ్రీ కృష్ణాష్టమి పండుగ మాత్రమే కాదు.. కర్తవ్య బోధకు ప్రతీక..

ఆలయాల్లో కృష్ణుడికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు భజనలు, కీర్తనలు, సంకీర్తనలతో కృష్ణనామస్మరణ చేశారు. అర్ధరాత్రి సమయంలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు భావించే పవిత్ర ఘడియల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి హారతులు ఇచ్చారు.. ధర్మానికి ప్రతీకగా శ్రీకృష్ణుడు శ్రీకృష్ణ జన్మాష్టమి కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా ధర్మం, సత్యం,ప్రేమ, కర్తవ్యబోధకు ప్రతీకగా నిలిచే ఆధ్యాత్మికపర్వదినం.. ద్వాపరయుగంలో అధర్మాన్ని అంతమొందించి ధర్మాన్ని స్థాపించేందుకు శ్రీకృష్ణుడు అవతరించాడని పురాణాలు చెబుతున్నాయి. భగవద్గీత ద్వారా మానవాళికి కర్తవ్యనిష్ఠ, నిష్కామ కర్మ, ధర్మమార్గం వంటి విలువలను బోధించిన కృష్ణుడి సందేశం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది..

### ఊరూరా కృష్ణ నామస్మరణ..

జన్మాష్టమి సందర్భంగా ఇళ్లలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి వేడుకలు జరుపుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంటి గుమ్మం నుంచి పూజా మందిరం వరకు చిన్నికృష్ణుడి పాదముద్రలను ఏర్పాటు చేసి బాలకృష్ణుడు ఇంట్లోకి అడుగుపెట్టినట్లుగా భక్తులు భావించారు..చిన్నారుల ముద్దు ముద్దు వేషాలు.. ఆలయాల ఆధ్యాత్మిక శోభ.. కృష్ణనామస్మరణతో మారుమోగిన పరిసరాలతో శ్రీకృష్ణాష్టమి పర్వదినం భక్తి, ఆనందం, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచింది..

- తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..
- శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన కృష్ణాలయాల్లో ప్రత్యేక అలంకరణలు..
- చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..
- కృష్ణాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించిన భక్తులు..
- పలు పాఠశాలల్లో మురిపాల చిన్ని కృష్ణయ్యలు, బుజ్జి గోపికమ్మలు..
- చిన్నారుల కోసం ఉట్టి కొట్టే కార్యక్రమాలు, కృష్ణలీలల ప్రదర్శనలు అద్భుతం..



- కేటీఆర్ ఆదేశాలతో మాదాపూర్ ఖానామెట్‌లో వంటావార్పు కార్యక్రమం..
- మహిళలకు నెలకు రూ.2,500 హామీ ఏమైందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రశ్న..
- కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్‌లో తులం బంగారం ఎక్కడ..?
- విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి, పేదలకు ఇళ్ల హామీల అమలుపై డిమాండ్..
- హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం సాగిస్తుంది..
- మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం..



# హామీలిచ్చి..! చేతులెత్తేసిన కాంగ్రెస్..!

## బీఆర్ఎస్ పోరుబాట.. వంటవార్పులో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద..

**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చేపట్టిన "కాంగ్రెస్‌వి ఆరు గ్యారంటీలు కాదు.. ఆరు మోసపూరిత హామీలు" అంటూ బీఆర్ఎస్ విమర్శించింది.. బీఆర్ఎస్ పోరుబాట నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ ఖానామెట్, చందానాయక్‌నగర్ తండాలో వంటావార్పు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలమల్లుతో కలిసి పాల్గొన్నారు.. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు..

బీఆర్ఎస్ వంటావార్పు కార్యక్రమంతో నిరసన..



### హామీల అమలులో ప్రభుత్వం విఫలం..

ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఒక్కో హామీ అమలుపై ఒక్కో కారణం చెబుతూ కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, హామీల అమలుకు స్పష్టమైన కాలపరిమితిని ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను ప్రజలకు గుర్తు చేస్తూ, "హామీలు ఎప్పుడు అమలు చేస్తారు..? ప్రజలకు ఎప్పుడు న్యాయం చేస్తారు..?" అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు..



- ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారంటూ ఆగ్రహం..
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ధ్వజం..
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి..
- ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్..

### మహిళలకు రూ.2,500 ఎక్కడ..?

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చిందని శంభీపూర్ రాజు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీ అమలుపై స్పష్టత లేకుండా పోయిందని విమర్శించారు.. మహిళల ఆర్థిక స్వావలంబన, కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.. మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం వల్ల ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచిన మహిళలు నిరాశకు గురవుతున్నారని అన్నారు..

### ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తాం..

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ దశలవారీగా ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తుందని శంభీపూర్ రాజు స్పష్టం చేశారు.. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, హామీల అమలు జరిగే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు..ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆపదు.. ప్రజల తరఫున నిరంతరం ప్రశ్నిస్తాం.. ప్రజల హక్కుల కోసం పోరాడుతామని ఆయన పేర్కొన్నారు..

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల మోసపూరిత హామీలను చూపుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..



### కేసీఆర్ కిట్, తులం బంగారం హామీలపై ప్రశ్నలు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకాలలో తులం బంగారం వంటి అంశాలను కూడా బీఆర్ఎస్ నాయకులు ప్రస్తావించారు.. పేద కుటుంబాలకు, ముఖ్యంగా ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని శంభీపూర్ రాజు కోరారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు..

### వంటావార్పుతో బీఆర్ఎస్ నిరసన..

బీఆర్ఎస్ చేపట్టిన వంటావార్పు కార్యక్రమం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం ద్వారా స్థానికంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లో చర్చకు తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.. రానున్న రోజుల్లోనూ ఇదే అంశంపై మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టతను ఇచ్చారు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై బీఆర్ఎస్ చేపట్టిన ఈ పోరుబాట రానున్న రోజుల్లో ఏ రూపం దాల్చనుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది..

### విద్యార్థినులకు స్కూటర్లు.. గృహజ్యోతి హామీ ఏమైంది..?

విద్యార్థినులకు స్కూటర్లు అందిస్తామని, గృహజ్యోతి పథకం ద్వారా విద్యుత్ విషయంలో ఉపశమనం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అర్హులైన పేదలకు సొంత ఇళ్లు నిర్మించి ఇస్తామని కూడా హామీ ఇచ్చిందని తెలిపారు.పేదలు, విద్యార్థులు, మహిళలను దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమైందని విమర్శించారు.. ప్రతి హామీ అమలుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి, ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు..

శేరిలింగంపల్లి పరిధిలో బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా నిరసన ప్రదర్శన..






మాదాపూర్, ఖానామెట్‌లో కాంగ్రెస్ మోసాలను ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు..



నిజాంపేట్ సర్కిల్ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..!



- అలరించిన చిన్నారుల శ్రీకృష్ణ, గోపిక, రుక్మిణి వేషధారణలు..
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు..
- ఉత్తమ వేషధారణలకు చిన్నారులకు బహుమతులు ప్రధానం..
- ఉట్టి కొట్టే కార్యక్రమంతో సందడిగా మారిన వేడుకలు.."
- భారీగా పాల్గొన్న భక్తులు, స్థానిక ప్రజలు..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** నిజాంపేట సర్కిల్ పరిధిలోని బండారి లేఅవుట్‌లో ఉన్న శ్రీ దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక, రుక్మిణి తదితర వేషధారణల్లో పాల్గొని భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ.. హిందూ సనాతన ధర్మంలో శ్రీకృష్ణుడి జీవితం, భగవద్గీత ద్వారా ఆయన అందించిన బోధనలు మానవాళికి ఎప్పటికీ మార్గదర్శకమని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి పర్వదినాలను నిర్వహించడం ద్వారా చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలపై అవగాహన కల్పించవచ్చని పేర్కొన్నారు.. తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపిక, రుక్మిణి తదితర వేషధారణల్లో తీసుకురావడం అభినందనీయమని బిక్షపతి యాదవ్ అన్నారు..

### ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు..

ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో నైతిక విలువలు, ధర్మం, సంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు సనాతన ధర్మం, భారతీయ సంప్రదాయాల గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయడంలో దోహదపడతాయని తెలిపారు.. అనంతరం శ్రీకృష్ణుడు, గోపిక, రుక్మిణి వేషధారణల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అలాగే సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.. కార్యక్రమంలో విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వెంకట్రావు, ఉపాధ్యక్షులు సచిన్, కార్యదర్శి గౌతమ్, కోశాధికారి అమర్, పాండు, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, భక్తులు, చిన్నారులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.



ప్రోత్సాహక బహుమతుల ప్రధానం..

## ఆరున విస్తరణ .. ఆ ముగ్గురికి చోటు ఖాయమేనా ?!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖాయం అయినట్లేనా ? కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లేనా ? ఈ నెల 7 నుండి శాసనసభ సమావేశాల నేపథ్యంలో దానికి ముందే మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందా ? లేక శాసనసభ సమావేశాల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందా ? మంత్రి కొండా సురేఖ మీద వేటు పడి నేపథ్యంలో తదుపరి మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు అన్నది అందరినీ తొలుస్తున్న ప్రశ్నలు.

తెలంగాణ క్యాబినెట్లో సీఎంతో కలుపుకుని 18 మంది మంత్రులు ఉంటారు. కొండా సురేఖను తొలగించే వరకు సీఎంతో కలుపుకుని 16 మంది ఉండేవారు. రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉండేవి. తాజాగా సురేఖ మీద వేటు నేపథ్యంలో ఆ ఖాళీల సంఖ్య మూడుకు చేరింది. మొదట సీఎంతో కలిపి 12 మందికి మంత్రి పదవులు ఇచ్చారు. ఆ తరువాత జరిగిన విస్తరణలో వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిట శ్రీహరిలకు మంత్రులుగా అవకాశం ఇచ్చారు. ఆ
తరువాత జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో అజారుద్దీన్ కు మైనారిటీ శాఖా మంత్రిగా అవకాశం ఇచ్చారు. దీంతో రెండు ఖాళీలు మిగిలిపోయాయి. వీటి కోసం ఎంతో మంది ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ మీద వేటుపడింది.ప్రస్తుతం ఖాళీగా ఉన్న మూడు స్థానాలను భర్తీ చేసేందుకు అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం స్పీకర్ గా కొనసాగుతున్న గడ్డం ప్రసాద్ కుమార్, పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు ఈ విస్తరణలో అవకాశం కల్పించనున్నారని తెలుస్తుంది. ఒక బీసీ; ఒక ఎస్సీ, ఒక ఓసీకి అవకాశం లభించినట్లు అవుతుందని భావిస్తున్నారు.

అయితే లంబాడా, యాదవ సామాజికవర్గాల నుండి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ ఉండగా, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని తప్పించకుండా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇస్తారా ? స్పీకర్ కు మంత్రి పదవి ఇస్తే ఆయన స్థానం ఎవరికి ఇస్తారు ? పీసీసీ అధ్యక్షుడికి మంత్రి పదవి ఇస్తే ఆయన స్థానంలో ఎవరికి అవకాశం ఇస్తారు ? అన్న చర్చ తలెత్తుతుంది. ఈ మొత్తం స్థానాలు భర్తీ అయితే ఆశావాహులు ఎలా స్పందిస్తారు ? అన్న అనుమానాలు ఉన్నాయి.

## వెండి నాణెం.. కొబ్బరి పరిమళం.. ప్రపంచంలోనే వింతైన కాయిన్ అమలాపురంలో..


**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా నాణెం అంటే చేతిలో పట్టుకుని విలువ చూసుకుంటాం. అరుదైన నాణేలు అయితే వాటి చరిత్ర, తయారీ, లోహం, డిజైన్ ఆధారంగా సేకరణదారులను ఆకట్టుకుంటాయి. కానీ రుద్దితే సువాసన వెదజల్లే నాణెం అంటే మాత్రం ఆశ్చర్యమే. అలాంటి అరుదైన నాణెం ఇప్పుడు అమలాపురం వాసి పుత్సా కృష్ణ కామేశ్వర్ నాణేల సేకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**నాణెం మాత్రమే కాదు.. ఓ అనుభూతి..**

పుత్సా కృష్ణ కామేశ్వర్ నాణేల సేకరణలో 2009లో పలావు దేశం విడుదల చేసిన 'సెంట్ ఆఫ్ ప్యారడైజ్' అనే ప్రత్యేక నాణెం చేరింది. సాధారణంగా నాణేలను చూసి వాటి ప్రత్యేకతను గుర్తిస్తాం. కానీ ఈ నాణెం విషయంలో మాత్రం చూడటంతో పాటు వాసనను కూడా ఆస్వాదించొచ్చు. నాణెంపై స్వల్పంగా రుద్దితే కొబ్బరి సువాసన వెలువడుతుంది. ఇదే ఈ నాణెం ప్రత్యేకత. నాణేల ప్రపంచంలో ఇలాంటి సువాసనతో కూడిన నాణేలు చాలా అరుదుగా కనిపిస్తాయి.

**వెండి నాణెంలో సముద్రతీర అందాలు**

ఈ నాణెం 25 గ్రాముల 0.925 స్వచ్ఛమైన వెండితో తయారు చేశారు. దీనిపై పలావు దేశానికి సంబంధించిన సముద్రతీర వాతావరణాన్ని ప్రతిబింబించేలా డిజైన్ రూపొందించారు. నాణెంపై సముద్ర తీరం, కొబ్బరి చెట్లు, నౌక వంటి చిత్రాలు కనిపిస్తాయి. పలావు వంటి ద్వీప దేశం ప్రకృతి, సముద్ర జీవనశైలిని ఈ డిజైన్ ప్రతిబింబించేలా ఉంటుంది.




**రుద్దితే సువాసన ఎలా వస్తుంది?**

ఈ నాణెం తయారీలో ఉపయోగించిన మైక్రో-సెంట్ టెక్నాలజీనే అసలు విశేషం. నాణెం ఉపరితలంపై ప్రత్యేక పద్ధతిలో సువాసనను అందించే సాంకేతికతను ఉపయోగించారు. నాణేన్ని రుద్దినప్పుడు ఆ సువాసన విడుదలవుతుంది. అంటే ఒకవైపు ఇది విలువైన వెండి నాణెం కాగా.. మరోవైపు ప్రత్యేక సాంకేతికతను ఉపయోగించిన సువాసన నాణెం అన్నమాట.

**రూ.5 డాలర్లు.. కానీ విలువ అంతకంటే ఎక్కువ**

ఈ నాణెం ముఖ విలువ 5 డాలర్లు. అయితే నాణేల సేకరణదారులకు ఇలాంటి నాణేల అసలు విలువ కేవలం వాటిపై ముద్రించిన మొత్తంలో ఉండదు. వాటి అరుదైన రూపకల్పన, తయారీ సాంకేతికత, విడుదలైన సంవత్సరం.. పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉండటం వంటి అంశాలు వాటి సేకరణ విలువను నిర్ణయిస్తాయి. అందుకే కృష్ణ కామేశ్వర్ వంటి నాణేల సేకరణదారుల వద్ద ఇలాంటి ప్రత్యేక నాణేలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది.

**అమలాపురం నుంచి అరుదైన నాణేల ప్రపంచానికి..**

నాణేల సేకరణ అనేది కేవలం పాత నాణేలను దాచుకోవడం కాదు. ఒక్కో నాణెం వెనుక ఒక దేశం, ఒక కాలం, ఒక సంస్కృతి, ఒక సాంకేతికత దాగి ఉంటుంది. అలాంటి అరుదైన నాణేలను వెతికి సేకరించడం ద్వారా వాటి విశేషాలను భవిష్యత్ తరాలకు అందించే అవకాశం ఉంటుంది.

అమలాపురం వాసి కృష్ణ కామేశ్వర్ సేకరణలోని ఈ 'సెంట్ ఆఫ్ ప్యారడైజ్' మాత్రం మరో అడుగు ముందుకేసి.. నాణెం విలువను కళ్లతోనే కాదు.. ముక్కుతోనూ తెలుసుకునేలా చేస్తోంది.

## భద్రాచలం నుంచి ములుగు వరకు 'పోలవరం' ముంపు ముప్పు

-3 పేజి తరువాయి

వివరించినా.. కేంద్ర జలసంఘం ఏపీకే వత్తాసు పలుకుతోంది" అని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని, ఎలాంటి పక్షపాతం లేకుండా తెలంగాణ ముంపుపై దృష్టి సారించాలని ఇప్పటికే తమ నేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోరాడుతున్నారన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని, ఐదు విలీన గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని కోరుతామని వెల్లడించారు.ఆ ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటాం..: హైదరాబాద్‌లో హత్యాచారానికి గురైన నర్సు రక్షణ విషయంలో ఆమె పనిచేస్తున్న ఆసుపత్రి నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ములకలపల్లి మండలంలోని నర్సు కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా యువతి పనిచేసిన ఆసుపత్రి తీరుపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా హైదరాబాద్ సీపీ సజ్జనర్‌తో అక్కడి నుంచే పొంగులేటి ఫోన్‌లో మాట్లాడారు. ఆసుపత్రి, వసతిగృహం నిర్వహణపై పూర్తి నివేదికను సిద్ధం చేయాలని, అదనపు ఎఫ్ఐఆర్‌లో ఆసుపత్రి పేరును చేర్చాలని సూచించారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం, ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చెక్కు, వ్యక్తిగతంగా రూ.లక్ష నగదు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, రామాలయం ఈవో దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగీకారంతో భూములిచ్చినవారికి 'పునరావాసం' కల్పించండి

-3 పేజి తరువాయి

వాదనలు వినిపిస్తూ..."కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూసేకరణ నిమిత్తం జీవో 123 జారీ చేశారు. తర్వాత పునరావాస ప్రయోజనాలను విడిగా కల్పిస్తామంటూ జీవో 214 జారీ అయింది. ఈ మధ్యలో జీవో 123 కింద భూమిని సేకరించరాదంటూ ఇదే హైకోర్టు తీర్పు వెలువరించగా ప్రభుత్వం దాన్ని సవాలు చేసింది. ఇంకా అది పెండింగ్‌లో ఉండగా... ఇప్పటికే జీవో 123 కింద పిటిషనర్ల భూములను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఒప్పందంలో వారికి పునరావాసం, పునర్నిర్మాణం ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడంలేదు" అని వివరించారు. ప్రభుత్వ తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ... పిటిషనర్లు ప్రభుత్వం చెల్లించిన పరిహారానికి అంగీకరించాకే భూములను ఇచ్చారని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి... "పునరావాసం, పునర్నిర్మాణ ప్రయోజనాలను పొడిగించే అంశాన్ని పరిశీలించాలి. ఈ ప్రక్రియ మొత్తం ఆరు నెలల్లో పూర్తి చేయాలి. ఈ ఉత్తర్వులు కేవలం పునరావాస ప్రయోజనాలకే పరిమితం. జీవో చట్టబద్ధతపై ఈ కోర్టు ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడంలేదు" అని పేర్కొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం


విద్యుత్ శాఖ ఏఈ మధు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** గార్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామ సమీపంలో టవర్ నిర్మాణ పనులు చేపట్టనున్నందున శనివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం2:00 గంటల వరకు సత్యనారాయణపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మద్దివంచ,పెద్ద కిస్టాపురం, చిన్న కిస్టాపురం అంజనాపురం, సీతంపేట, చంద్రగిరి గ్రామాలకు విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏఈ మధు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు వ్యాపారస్తులు విద్యుత్ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..
## ఆకట్టుకున్న చిన్నారుల వేశధారణ


శ్రీకృష్ణుడు వేషధారణలో చిన్నారులు


కృష్ణుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**గార్ల పెన్ పవర్ సెప్టెంబర్ 4:**శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గార్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులను శ్రీకృష్ణుడు గోపిక సత్యభామ వేషధారణలో ముస్తాబు చేశారు కృష్ణుడి వేషంలో వేణువు చేతబట్టి నెమలి పింఛం ధరించిన చిన్నారులు వేషధారణలో ముస్తాబైన బాలికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు కృష్ణుడి లీలలను తలపించే వారి సందడి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టి కోలాటాలు ప్రదర్శించారు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణుని నామస్మరణ భగవద్గీత భక్తి పారాయణంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది కుటుంబ సమేతంగా భక్తులు ఆలయానికి చేరుకొని శ్రీకృష్ణ పరమాత్ముని కనులారా వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాలయంలో చిన్ని కృష్ణులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అర్చకులు అచ్చుతాచార్య హైమ బేతి సత్యం బేతి వెంకటేశ్వర్లు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు ఉన్నారు.

## విదేశీ కరెన్సీ నాణేల చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్


పోలీస్ కస్టడీలో నిందితులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** ఇంట్లో బీరువాలో భద్రపరిచిన విదేశీ కరెన్సీ నాణేలు, నగదు చోరీ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి విదేశీ కరెన్సీ నాణేలు, బంగారు మంగళసూత్రాల చైన్లు, కాళ్ల పట్టీలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 3న ఉదయం 9.45 గంటల సమయంలో కనతల సత్యనారాయణరెడ్డి ఇంట్లోని ఉన్న బీరువా నుంచి సుమారు కిలో బరువున్న విదేశీ కరెన్సీ నాణేలు, 22,400 నగదు చోరీకి గురైనట్లు ఫిర్యాదు అందడంతో దీంతో పోలీసులు క్రైం నంబర్ 195/26 యూఎస్ 331(4), 305 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం మర్రిగూడెం క్రాస్‌రోడ్ వద్ద పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పోలీసులను గమనించి ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చింతా యుగంధర్, బోడ సాంబశివరావుగా గుర్తించారు. వారి వద్ద తనిఖీ చేయగా విదేశీ కరెన్సీ నాణేలు, రూ.2400 నగదుతో పాటు మహబూబాబాద్ హస్తినాపురంలో చోరీకి గురైనట్లు భావిస్తున్న బంగారు మంగళసూత్రాల చైన్, రెండు జతల కాళ్ల పట్టీలు లభించాయి. ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం విలువ రూ.215100గా పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులు చింతా యుగంధర్, బోడ సాంబశివరావులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

# దుమ్మురేపుతున్న అవకాడో సేల్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 4: పెన్ పవర్:** నరేంద్ర మోడీ.. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో విపరీతంగా యాక్టివ్ గా ఉంటున్నారు. రకరకాల వీడియోలను ఆయన పోస్ట్ చేస్తున్నారు. యువతరానికి ఆయన దగ్గర కావడానికి మరింత ప్రయత్నాలు చేస్తున్నారు. తద్వారా జెన్ జెడ్ కోపాన్ని చల్లార్చుతున్నారు. ఆ వీడియోలో నరేంద్ర మోడీ రాజకీయాల గురించి మాట్లాడలేదు. ఇతర వ్యవహారాల గురించి చర్చించలేదు. జస్ట్ ఒక పండు గురించి చెప్పారు. అది కూడా అవకాడో పండు గురించి.. ఆ పండు తింటే ఆరోగ్యం బాగుంటుందని ఆయన చెప్పుకొచ్చారు.. వాస్తవానికి నరేంద్ర మోడీ చెప్పిన ఆ పండు మనదేశంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే పండుతుంది. ఇటీవల కాలంలో ఔత్సాహిక రైతులు ఆ పంటను సాగు చేస్తున్నారు. కాకపోతే దిగుబడి గొప్పగా రావడం లేదు.అవకాడో వెస్ట్రన్ దేశాలలో విపరీతంగా పండుతూ ఉంటుంది. అమెరికా నుంచి మొదలు పెడితే రష్యా వరకు చాలా దేశాలు ఈ పండును ఇతర దేశాలకు ఎగమతి చేస్తూ ఉంటాయి. అవకాడో పండు మార్కెట్ విలువ కోట్లలో ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం పాశ్చాత్య దేశాలకు సంబంధించిన వారు అవకాడో పండును బ్రేక్ఫాస్ట్.. డిన్నర్ లో ఎక్కువగా వాడుతూ ఉంటారు. పార్టీలు జరిగినప్పుడు ఈ పండుతో రకరకాల వంటకాలు చేసుకొని ఆస్వాదించుకుంటూ తింటారు.అవకాడో పండులు యాంటీ యాక్సిడెంట్లు.. లైకో పీన్.. బీటా కెరోటిన్ వంటివి విపరీతంగా ఉంటాయి. అవకాటిని బి అనే లిపిడ్ ఇందులో అధికంగా ఉంటుంది. ఇది ల్యూకేమియా కణాలను నాశనం చేస్తూ ఉంటుంది. గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు వాడటం వల్ల అల్జీమర్స్ వంటి రోగాలు రాకుండా ఉంటాయి.. అందువల్లే పాశ్చాత్య దేశాలకు సంబంధించిన వారు ఈ పండును విరివిగా తింటూ ఉంటారు. జన్ జెడ్ తరానికి అర్థమయ్యే విధంగా నరేంద్ర మోడీ ఆ వీడియోలో అవకాడో పండు గురించి చెప్పడం విశేషం. అయితే అవకాడో పంట ఉత్పత్తిని పెంచడానికి, సాగును ప్రోత్సహించడానికి కేంద్రం భారీగా కేటాయింపులు చేస్తుండటం విశేషం. మోడీ వీడియో ద్వారా ఈ పంట సాగు మనదేశంలో పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


# రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త

**దుర్వాసనతో ప్రయాణికుల అవస్థలు**
**వ్యాధుల భయంతో స్థానికుల ఆందోళన**

**ఖమ్మం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కోదాడ జాతీయ రహదారిపై చెత్త కుప్పలు పేరుకుపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పక్కనే ఇళ్లలోని చెత్త, దుకాణాల వ్యర్థాలు, ఫంక్షన్లలో మిగిలిన వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తుండటంతో పరిసర ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది.ప్రతిరోజూ వందలాది మంది రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై చెత్త పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు ముక్కు మూసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో రోజురోజుకూ కుప్పలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెత్త కుప్పల కారణంగా ఈగలు, దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, పరిసరాల్లో నివసించే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని వారు చెబుతున్నారు. అపరిశుభ్ర వాతావరణం కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి రహదారి వెంట పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించడంతో పాటు, చెత్తను రోడ్లపై పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, నిరంతరం చెత్త సేకరణ చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.


రోడ్లపై పేరుకుపోయిన చెత్త

# కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ వంట వార్పు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**
రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పాలన అంతా మోసపూరితమేనని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజా పాలన పేరుతో మోసపూరిత పాలన చేస్తున్నాడని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలలో విఫల పాలనను నిరసిస్తూ గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్ కూడలిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి1000 రోజులు గడిచినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలను హామీలను నెరవేర్చకుండా మోసం చేశాడని విమర్శల వర్షం కురిపించారు.ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన వాగ్దానాలలో తులం బంగారం, మహిళలకు నెలకు రూ. 2,500 భృతి, విద్యార్థినులకు ఉచిత స్కూటీల పంపిణీ వంటి కీలక హామీలను పక్కనబెట్టి ప్రజలను మోసం చేశారని మాజీ సీఎం కేసీఆర్ హయాంలో అమలు చేసి ఎంతో ఆదరణ పొందిన బీసీ బంధు, దళిత బంధు, కేసీఆర్ కిట్, పెన్షన్ల పెంపు వంటి ప్రజాకర్షక పథకాలను నిలిపివేసి ప్రభుత్వం పేదల నట్టేట ముంచిందన్నారు దివ్యాంగులకు, వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని ప్రకటించి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి బకాయి ఉందనే విషయం గుర్తులేదా అని ఆమే ప్రశ్నించారు. ప్రతి నెలా మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు కొనసాగిస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గర్భిణితో ఉన్న ఆమె కు బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు బుడిగ శ్రీదేవి భూక్య సంధ్య సరిత ఉమా నిర్మల పద్మ లు సీమంతం చేసి సారే బహూకరించి దీర్ఘ సుమంగళి తో పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్తో ఆరోగ్యకరంగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ
మార్కెట్ కమిటీ చైర్మన్ హరి సింగ్ నాయక్ మహబూబాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆంగోతు బిందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ రంగనాథ్ దేవిలాల్ ఉద్యమకారులు గట్టు అనంతరాములు బిక్షమయ్య గార్ల బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామ పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

# శిరీష హత్యాచారం కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

**సీపీఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన**

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**ఆదివాసీ గిరిజన యువతి, ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీషపై హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితుడు షాన్ ఉల్లా ఖాన్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, మాజీ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ శిరీషను హత్య చేసిన నిందితుడిని ఎలాంటి జాప్యం లేకుండా అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఆర్థిక సాయం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.
మహిళలపై హింస, అత్యాచార ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని, మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన అన్నారు. మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు భూక్యా హరినాయక్, ధూపాటి జనార్ధన్, భీముడు, భూక్యా పూల్‌సింగ్, లోకేష్, రాజేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

# ‘కోటి ఇళ్లకు తెలుగుదేశం’ - మంత్రి లోకేశ్ ట్వీట్ వైరల్




**హైదరాబాద్ పెన్ పవర్:** అధికార టీడీపీ చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతోంది. 40 రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం శనివారం కోటి ఇళ్ల మైలురాయిని దాటినట్లు మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. రెండేళ్ల కూటమి పాలనా విజయాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా టీడీపీ అధిష్టానం ‘ఇంటింటికి తెలుగుదేశం’ ప్రారంభించింది. జూలై 27న మొదలైన ఈ కార్యక్రమాన్ని 45 రోజుల పాటు కొనసాగించాలని నిర్ణయించారు. కేబినెట్ మినిస్టర్ నుంచి సామాన్య కార్తకర్త వరకు ప్రతి ఒక్కరూ ‘ఇంటింటికి తెలుగుదేశం’లో చురుగ్గా పాల్గొనాలని పార్టీ ఆదేశించింది. ఇక పార్టీ శ్రేణులు సైతం అధిష్టానం ఆదేశాల ప్రకారం పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించిందని అంటున్నారు.

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రంలో కోటి ఇళ్లను సందర్శించారని మంత్రి నారా లోకేశ్ చేసిన ట్వీట్ లో తెలిపారు. “కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో గొప్ప మైలురాయి స్థాపించారు” అంటూ మంత్రి కొనియాడారు. ఇంటింటి పర్యటనల్లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను కలిసి వివరించిన తీరు చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు.

కోటి ఇళ్లు సందర్శించడమే కాకుండా ఆయా కుటుంబాల సమస్యలు, స్థానిక అవసరాలు, ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన కార్యకర్తలను మంత్రి లోకేశ్ అభినందించారు. ఇక కోటి ఇళ్లకు టీడీపీ నేతలు వెళ్లారంటూ మంత్రి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇప్పటివరకు ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహించలేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మరికొద్దిరోజుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుండగా, టీడీపీ ముందస్తుగానే ప్రజల్లోకి వెళ్లి ఒక విడత ప్రచారం పూర్తిచేసినట్లుగా భావించాలని అంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతోపాటు ప్రజలతో నేరుగా కనెక్ట్ అయ్యే అవకాశం కలిగిందని అంటున్నారు.

మరోవైపు కూటమి ప్రభుత్వంలో టీడీపీ సొంతంగా నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నప్పటికీ టీడీపీ సొంతంగా ఈ కార్యక్రమం నిర్వహించింది. అయినప్పటికీ ఎక్కడా మిత్రపక్షాల మనోభావాలను ప్రభావితం చేసేలా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయంగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 40 రోజుల పాటు ప్రభుత్వ పెద్దలు ప్రజల్లో ఉన్నప్పటికీ ఎక్కడా నిరసన స్వరాలు వినిపించకుండా కార్యక్రమం సాగడం కూడా ప్రభుత్వానికి సానుకూల సంకేతంగా వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి నాలుగు కోట్ల ఓటర్లను పలకరించేలా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఫలితాలను ఇస్తున్న అక్షర ఆంధ్ర

**విజయవాడ, సెప్టెంబర్ 4, పెన్ పవర్:**
దేశంలోనే అత్యంత తక్కువ అక్షరాస్యత కలిగిన రాష్ట్రాల్లో ఒకటిగా విమర్శలు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్, గత రెండేళ్లలో సాధించిన ప్రగతి విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. 2024 నాటికి కేవలం 72.6 శాతంగా ఉన్న అక్షరాస్యత, 2026 నాటికి ఏకంగా 82.1 శాతానికి చేరుకుంది. జాతీయ సగటు కంటే వెనుకబడిన స్థితి నుంచి కేవలం రెండేళ్ల వ్యవధిలోనే దాదాపు 10 శాతం మేర అక్షరాస్యత పెరగడం వెనుక విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ చేపట్టిన పక్కా ప్రణాళికలు, క్షేత్రస్థాయి పరిశీలన, రిజల్ట్–ఓరియంటెడ్ విధానాలే ప్రధాన కారణం.ఈ భారీ మార్పుకు అక్షర ఆంధ్ర కార్యక్రమం వెన్నెముకగా నిలిచింది. విద్యా శాఖను చేపట్టిన వెంటనే నారా లోకేష్, కేవలం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోనే సరిపెట్టకుండా ఫలితాలు ఆధారంగా పనిచేసే ప్రత్యేక కార్యాచరణను అమలు చేశారు. సుమారు 11 ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో నిర్వహించిన అక్షరాస్యతా విభాగాలు, ఫీల్డ్ ప్రోగ్రామ్‌ల ద్వారా గత ఏడాది కాలంలోనే దాదాపు 25 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చడం లోకేష్ పరిపాలనా దక్షతకు అద్దం పడుతోంది.అంతేకాకుండా, పాఠశాల విద్యలో డ్రాపౌట్లను తగ్గించి హాజరు శాతాన్ని పెంచడంపై మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారు. రాజూూరా యాప్ ద్వారా బడికి దూరమైన 1.64 లక్షలకు పైగా పిల్లల డేటాను సేకరించి, వారిలో సుమారు 33 వేల మందిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, టీచర్ల హాజరును 98.97 శాతానికి తీసుకెళ్లడం విద్యావ్యవస్థలో వచ్చిన సమూల మార్పుకు ఉదాహరణ. ఉపాధ్యాయుల కొరత తీర్చే దిశగా నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, తల్లికి వందనం, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా విద్యార్థుల్లో జవాబుదారీతనాన్ని లోకేష్ పెంచగలిగారు.ఇప్పుడు ప్రభుత్వం విధించుకున్న ప్రతిష్టాత్మక లక్ష్యం సెప్టెంబర్ 2027 నాటికి 100% సంపూర్ణ అక్షరాస్యత సాధించడం. దీనికోసం 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, సెప్టెంబర్ 2027 నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చడానికి ప్రజాప్రతినిధులను, స్థానిక సంస్థలను భాగస్వాములను చేస్తూ టైమ్–బౌండ్ టార్గెట్లను నిర్దేశించారు. ఇది కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రతీ నియోజకవర్గంలో కార్యాచరణ వేగవంతం అయ్యేలా ఐఏఎస్ అధికారులతో క్రమం తప్పకుండా చేస్తున్న సమీక్షలే ఈ వృద్ధికి బలం చేకూరుస్తున్నాయి.గడిచిన రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో నమోదైన ఈ గణనీయమైన మార్పు నారా లోకేష్ రాజకీయ, పరిపాలనా సామర్థ్యానికి ఒక బలమైన రుజువుగా నిలుస్తోంది. ఒకప్పుడు జాతీయ స్థాయిలో అక్షరాస్యతలో ఆఖరి వరుసల్లో నిలిచిన ఏపీని, 2027 నాటికి దేశంలోనే మొదటి సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రాష్ట్రాలలో ఒకటిగా నిలిపేందుకు లోకేష్ వేస్తున్న అడుగులు ఆయన విజనరీ లీడర్‌షిప్‌ను స్పష్టం చేస్తున్నాయి.

# లోకల్ బాడీ ఎన్నికలకు కసరత్తు షురూ

**విజయవాడ, సెప్టెంబర్ 4 పెన్ పవర్:**
ఏపీలో కూటమి పార్టీలు స్థానిక ఎన్నికలు రెడీ అవుతున్నాయి. ఇప్పటికే జనసేన అధిష్ఠానం.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలతో వరుసగా భేటీ అవుతుంది. టీడీపీ కూడా ఎన్నికల కసరత్తును స్పీడప్ చేసింది. ఈ నెల 6, 7 తేదీల్లో టీడీపీ ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఏడు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ఎమ్మెల్యేలు అందరూ శిక్షణ తరగతులకు హాజరు కావాలని టీడీపీ కేంద్ర కార్యాలయం ఆదేశించింది. ఎన్నికల నిర్వహణ కసరత్తులో భాగంగా ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం మంత్రులు, కీలక నేతలతో సీఎం టింగ్ నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనులు, కూటమి పార్టీల సమన్వయంపై చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని, వాయిదా వేసే ప్రసక్తే లేదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిలో టీడీపీ మంత్రులతో ఆయన బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యేలకు ఎన్నికల గురించి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ నాటికి పూర్తవుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసి, అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని మంత్రి లోకేష్ నేతలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు దశలవారీగా జరుగుతాయని మంత్రి లోకేష్ తెలిపారు. మొదటిగా మున్సిపల్ ఎన్నికలు, ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఆపై పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించుకుని, అన్ని స్థానాల్లోనూ ఎన్నికలు నిర్వహించేలా ప్రయత్నిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో నిలిచిపోయిన అర్హులందరికీ అక్టోబర్ నెల నుంచి దశలవారీగా కొత్త పింఛన్లను మంజూరు చేస్తామని చెప్పారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. ఎస్ఐఆర్ ఓటర్ల జాబితానే స్థానిక సంస్థల ఎన్నికలకు తుది జాబితాగా తీసుకోవాలని వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి ఫోర్సులో ఉన్న, చెల్లుబాటయ్యే ఓటర్ల జాబితానే ఎన్నికలకు ప్రాతిపదికగా తీసుకోవచ్చని ప్రభుత్వం చెబుతోంది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయి తుది ఓటర్ల జాబితా వచ్చే వరకు ఎన్నికలను ఆపాల్సిన అవసరం లేదని ప్రభుత్వ వైఖరిగా ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి అమల్లో ఉన్న ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు నుంచి అభ్యంతరాలు వచ్చినా.. వాటిని అధిగమించే మార్గాలపై ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అవసరమైతే పార్టీ పరంగా కూడా బీసీలకు ఓసీ జనరల్ కేటగిరీలో సీట్లు కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని టీడీపీ భావిస్తోంది.

# కూటమిలో మైక్రో మేనేజ్‌మెంట్

**ఏలూరు, సెప్టెంబర్ 4, పెన్ పవర్:**
నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. నియోజకవర్గానికి చెందిన 25 కేపీఐ సూచీల్లో 23 మైనస్ ఉన్నాయని సభాముఖంగా స్పష్టం చేస్తూ, నోడల్ అధికారిని మార్చాలని కలెక్టర్‌ను ఆదేశించడం, అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకోవడం కలకలం రేపింది. పాలనా సంస్కరణలు, పనితీరు ఆధారిత నాయకత్వంపై చంద్రబాబుకు ఉన్న పట్టుకు ఇది నిదర్శనమే అయినా, మిత్రపక్ష ఎమ్మెల్యేను ప్రజల ముందే అలా నిలదీయడం కూటమి ధర్మానికి విఘాతం కలిగిస్తుందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ అధినేతగా సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను చంద్రబాబు వేదికలపై లేదా సమీక్షా సమావేశాల్లో హెచ్చరించడం దశాబ్దాలుగా వస్తున్న శైలి. టీడీపీ ప్రజాప్రతినిధులు ఆ వ్యాఖ్యలను పార్టీ పెద్ద ఇచ్చే హెచ్చరికగా పరిగణిస్తారు. కానీ, కూటమి భాగస్వామి అయిన జనసేన పార్టీ ప్రజాప్రతినిధి విషయంలో అదే వ్యూహాన్ని వర్తింపజేయడం పొలిటికల్ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమేనని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేలు నేరుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తుండటంతో, వారి పనితీరుపై చర్యలు లేదా హెచ్చరికలు ఉంటే అంతర్గత సమన్వయ కమిటీల ద్వారా లేదా పవన్ కళ్యాణ్ ద్వారా ఇప్పించడమే సరైన పద్ధతిగా చెబుతున్నారు. ఈ బహిరంగ వ్యాఖ్యల పట్ల జనసేన కేడర్, జనసైనికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యేకు పనితీరు సరిగా లేకపోతే సరిదిద్దే బాధ్యత తమ అధినేత పవన్ కళ్యాణ్‌ది అని, మైకుల ముందుకు వచ్చి ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఇమేజ్‌ను ప్రజల ముందు తగ్గించడం వల్ల రాబోయే రోజుల్లో గ్రౌండ్ లెవెల్‌లో కేడర్ మధ్య వైషమ్యాలు పెరుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. మిత్రపక్ష నాయకుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పబ్లిక్ వేదికలపై మాట్లాడటం వల్ల క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఉండాల్సిన ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెద్ద రాజకీయ వివాదానికి ఆజ్యం పోసే అవకాశముంది. రేపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, పాలనాపరమైన లోపాలున్న ఏదేని టీడీపీ ఎమ్మెల్యేను లేదా టీడీపీ మంత్రుల నియోజకవర్గాలను ఉద్దేశించి ఇదే తరహాలో వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయనే ప్రశ్న వస్తోంది. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ ప్రజాప్రతినిధులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తే, అది పొత్తు ధర్మానికి ముగింపు పలికి రెండు పార్టీల మధ్య పరస్పర దాడులకు దారితీస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డేటా–డ్రివెన్ గవర్నెన్స్‌కు, రిపోర్ట్ కార్డులకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. పాలనలో సీనియారిటీ, పొత్తులు చూడకుండా పనితీరునే ప్రామాణికంగా తీసుకుంటారనే సందేశాన్ని ప్రజల్లోకి పంపాలనేది ఆయన ఆలోచన కావచ్చు. రాష్ట్రాభివృద్ధికి కూటమి స్థిరత్వం ఎంత ముఖ్యమో గ్రహించిన క్రమంలో, వ్యూహాత్మకంగా మైక్రో మేనేజ్‌మెంట్ వ్యాఖ్యలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయకపోవడం చంద్రబాబు చేసిన ఒక చిన్న రాజకీయ అంచనా పొరపాటేనని నిపుణులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించాలంటే రిపోర్ట్ కార్డులను అమలు చేయడం ఎంత ముఖ్యమో, మిత్రపక్షాల ఆత్మగౌరవాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యమన్న భావన వ్యక్తమవుతోంది.

## స్టీల్ ప్లాంట్ ఆస్తులు వేలం

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 4, పెన్ పవర్:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మిగులు భూముల్ని మరోసారి వేలం నిర్వహించబోతున్నారు. విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ, గాజువాక ఆటోనగర్ ప్రాంతం ఉన్న 459 ప్లాట్ల విక్రయానికి ఎన్ఎల్ఎంసీ (నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్) రూ.858.68 కోట్ల రిజర్వ్ ధరతో ఈ--ఆక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నిధుల సమీకరణ, అసెట్ మానిటైజేషన్‌లో భాగంగా వేలంపాటకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని సీతమ్మధార పరిధిలో ఉన్న హెచ్‌బీ కాలనీలో 456 ప్లాట్లు 87,949.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.. వాటిని రూ.838.93 కోట్ల రిజర్వ్ ధరతో వేలానికి సిద్ధమయ్యారు. అలాగే గాజువాక ఆటోనగర్‌లోని బ్లాక్-- 2లో 2,728 చదరపు గజాలలో, మూడు బ్లాక్--3లోని 2894.44 చదరపు గజాల్లో ఉన్న రూ.19.75 కోట్లు విలువైన ప్లాట్లను వేలం వేయనున్నారు.ఈ ఏడాది అక్టోబర్ 12వతేదీన ఉదయం 11 గంటల నుంచి 243 ప్లాట్లకు.. 16వతేదీన ఉదయం 11 గంటల నుంచి 216 ప్లాట్లకు వేలం నిర్వహించనున్నారు. అక్టోబర్ 12న 243 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 8 సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అక్టోబర్ 16న 216 ప్లాట్లకు సంబంధించి వేలంలో పాల్గొనేవారు అక్టోబర్ 14 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఈ ప్లాట్లను చూడాలనుకుంటే కేవీ సుబ్బరాజు, 9849091798.. ఎం ఆంజనేయులు, 9989898999 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.35 ఏళ్ల క్రితం విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు ఉద్యోగుల కోసం సీతమ్మధార ప్రాంతంలోని హెచ్‌బీ కాలనీలో 22.19 ఎకరాల విస్తీర్ణంలో 830 క్వార్టర్లు నిర్మించారు. కానీ స్టీల్‌ప్లాంట్‌కు 15 కిలోమీటర్ల దూరంలో ఈ ప్లాట్లు ఉండటంతో ఉద్యోగులు అక్కడ ఉండటానికి ఆసక్తి చూపించలేదు. ఈ క్వార్టర్లకు సరైన నిర్వహణ లేకపోవడంతో శిథిలమైపోయాయి. ప్రస్తుతం ఈ ప్లాట్లు ఉన్న ప్రాంతంలో భూముల ధరలు పెరిగాయి. అక్కడ గజం రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షలు పలుకుతోందని చెబుతున్నారు. గతంలో ఈ–వేలం ద్వారానే హెచ్‌బీ కాలనీలో కొన్ని ప్లాట్లు విక్రయించగా.. రూ.150 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. ఇప్పుడు మరోసారి వేలానికి సిద్ధమవుతున్నారు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ, ఆటోనగర్‌లో ఉన్న భూములు.. హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాల్లో ఉన్న భూముల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. కానీ ఈ భూముల విక్రయించొద్దంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కోర్టులో పిల్ దాఖలు చేయడంతో స్టే విధించారు.. దీంతో కొన్నాళ్లు ఈ భూముల వేలం ప్రక్రియ ఆగిపోయింది.. మళ్లీ ఇప్పుడు మరోసారి భూముల వేలానికి సిద్ధమయ్యారు.

## ఆరణికి రాజకీయ ఇబ్బందులు

**తిరుపతి, సెప్టెంబర్ 4, పెన్ పవర్:** కొందరు పార్టీలు మారి ఎమ్మెల్యేలు కావచ్చు. అంత మాత్రాన పట్టున్న నియోజకవర్గంలో కాలరెగరేస్తే రాజకీయ భవిష్యత్ ఇబ్బందుల్లో పడే అవకాశముంది. ప్రస్తుతం జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిస్థితి కూడా అలాగే ఉంది. తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతలు, కార్యకర్తల నుంచి ఆయన వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. ఇక కూటమిలోని మిత్ర పక్షాలు కూడా ఆయనకు మద్దతుగా నిలిచే అవకాశం కనిపించడం లేదు. ఆయన తిరుపతి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడంతో పాటు, తమను కూడా దూరం పెట్టడంతో కూటమిలోని మిత్ర పక్షాల నుంచి ఆరణికి రాజకీయ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆయనపై ఉన్న అసంతృప్తి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడే అవకాశముందన్న ఆందోళన జనసేన నేతల్లో ఉంది. స్థానిక క్యాడర్ నుంచి... తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ క్యాడర్, స్థానిక నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జనసేన క్యాడర్‌ను పట్టించుకోకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కార్యకర్తలను, సీనియర్లను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.వైసీపీ నేతలతో సంబంధాలు కూడా ఆరణి శ్రీనివాసులుకు ఇబ్బందిగా మారాయంటున్నారు. కూటమి కార్యకర్తలను పక్కన పెట్టి, కొందరు వైసీపీ నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారాలలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యే బంధువులు, కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోవడం వివాదాస్పదమైంది. ఇప్పటికే ఆరణి శ్రీనివాసులుపై సొంత పార్టీ నేతలే ఫిర్యాదు చేయడంతో సమన్వయంతో పనిచేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్వయంగా ఆయనకు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఆరణి శ్రీనివాసులు వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చారు. 2019 లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి విజయం సాధించారు. నాడు తిరుపతి ప్రాంతంలోని అనేక మంది వైసీపీ నేతలతో సంబంధాలున్నాయి. ప్రధానంగా భూమన కరుణాకర్ రెడ్డితో ఆయనకు సన్నిహిత్యం ఉందంటారు. అలాగే మరి కొందరు వైసీపీ నేతలను కూడా ఆయన దగ్గర తీస్తున్నారన్న ఆరోపణలున్నాయి. విపక్ష వైసీపీ చేసే విమర్శలకు కూడా ఆరణి శ్రీనివాసులు కౌంటర్ ఇవ్వకపోవడం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై విమర్శలు చేసినా చూసీచూడనట్లు వ్యవహరించడంతో పార్టీ నాయకత్వం కూడా ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహంగా ఉందని తెలుస్తోంది. వివాదాలు లేకపోయినా.. అనేక ఆరోపణలు ఆరణి శ్రీనివాసులును చుట్టుముడుతుండటంతో ఆయన రాజకీయంగా ఇబ్బందులలో పడినట్లేనని సొంత పార్టీ నేతలే చెబుతుండటం విశేషం.

## నాదెండ్ల మనోహర్ పై అసహనం

**గుంటూరు, సెప్టెంబర్ 4, పెన్ పవర్:**
జనసేన పార్టీలో కీలక నేత నాదెండ్ల మనోహర్ పై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు. నాదెండ్ల తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కు రాజకీయంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న భావన క్యాడర్ లో నెలకొంది. అంతా తానే అయి.. అధినేతను ఎవరినీ కలవనివ్వకుండా, వాస్తవ విషయాలను చెప్పనివ్వకుండా దాచి ఉంచుతున్నారని సోషల్ మీడియా వేదికగా ఆరోపిస్తున్నారు. నాదెండ్ల మనోహర్ పై ఇటువంటి ఆరోపణలు కొత్తేమీ కాదు. జనసేన పార్టీ పెట్టిన నాటి నుంచి పవన్ కల్యాణ్ వెన్నంటే ఉన్న నాదెండ్లను పార్టీ నేతలు, కార్యకర్తలు వ్యతిరేకిస్తూనే వస్తున్నారు. తమ వ్యతిరేకతను సోషల్ మీడియాలో వ్యక్త పరుస్తున్నారు. అంతే తప్పించి సభల్లోనూ, సమావేశాల్లోనూ పవన్ కల్యాణ్ కు చెప్పేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. అయితే నాదెండ్ల కేవలం పవన్ చేసిన సూచనల మేరకే అమలు చేస్తున్నారని, ఇందులో ఆయన తప్పేముందని కూడా కొందరు నాదెండ్ల మనోహర్ ను సమర్థిస్తున్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండి.పార్టీలో కీలకంగా మారడంతో... ఇక ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురి కావడం, చంద్రబాబుతో భేటీలోనూ, పార్టీ నేతల సమావేశంలోనూ నాదెండ్ల మనోహర్ కీలకం గా వ్యవహరిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆయనను నమ్మి కీలక పాత్రను అప్పగించారని చెబుతున్నారు. జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పై పార్టీ క్యాడర్ మరియు నేతల్లో కొంత అసంతృప్తి ఉందనే ప్రచారం సోషల్ మీడియా మరియు కొన్ని రాజకీయ వర్గాల్లో సాగుతుంది. .ప్రస్తుతం జనసేన పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న తరుణంలో, నాయకత్వం మరియు క్యాడర్ మధ్య సమన్వయం కోసం ఆయన విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలిచే స్థానాల్లోనే పోటీ చేయాలని, బలం లేని చోట పోటీకి దిగవద్దని నాదెండ్ల మనోహర్ మనోహర్ వ్యాఖ్యానించడం దిగువ శ్రేణి నేతల్లో ఆగ్రహానికి కారణమయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపు తో పాటు పొత్తుల విషయంలో నాదెండ్ల మనోహర్ పవన్ ను తప్పుదోవ పట్టించి తిరిగి తమకు అన్యాయం చేయడానికి సిద్ధమయ్యారని కొందరు నేరుగానే ఆరోపిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో కూటమి పొత్తుల వల్ల కొందరు స్థానిక జనసేన నేతలకు పోటీ చేసే అవకాశం దక్కకపోవడంతో అంతర్గతంగా కొంత అసంతృప్తి వ్యక్తమైంది. కొన్ని నియోజకవర్గాల్లో స్థానిక నేతల మధ్య ఉన్న విభేదాలు, నాదెండ్ల మనోహర్ వైఖరిపై విమర్శలుగా మారాయి. కూటమి ప్రభుత్వం మరియు జనసేన పార్టీలో చీలికలు తేవడానికి వైసీపీ వంటి ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని జనసేన వర్గాలు మండిపడుతున్నాయి.పార్టీలో ఎటువంటి అంతర్గత విభేదాలు లేవని, జనసేనలో కేవలం “పవన్ కళ్యాణ్ గ్రూప్” మాత్రమే ఉందని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, వీరమహిళకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు.తాను ఎక్కడికి వెళ్లినా జనసైనికులు ఆత్మీయంగా పలకరిస్తున్నారని, పార్టీ శ్రేణులు అంతా ఐక్యంగా ఉన్నారని నాదెండ్ల మనోహర్ ఇటీవలే పేర్కొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# అమెరికాతో బిజినెస్ డీల్.. ట్రంప్ కు కార్చుకాల్చి వాతపెట్టిన భారత్



అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం అంటే సాధారణ విషయం కాదు.. అది దాదాపుగా ఒక నిరంతర నాటకంలా సాగుతోంది. వాషింగ్టన్ ఏది చెప్తే దానికి తల ఊపుతూ వారు విధించే షరతులపైనే గంటల తరబడి చర్చలు జరిపిన భారత్.. ఎట్టకేలకు నిద్రలేచి తన గొంతు వినిపించడం మొదలుపెట్టింది. అగ్రరాజ్యం చెప్పినట్లు ఆడటం కాకుండా తమ ఎగుమతిదారులకు ఏమీ మిగలకపోతే అసలు ఈ ఒప్పందంతో మాకేంటి ఉపయోగం అన్నట్లు న్యూఢిల్లీ వైఖరి మార్చుకుంది.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఒక వేదికపై చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే భారత్ ఇకపై అమెరికా ముందు దరఖాస్తుదారుడిలా నిలబడటానికి సిద్ధంగా లేదని స్పష్టమవుతోంది. అమెరికా మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు ఇతర పోటీ దేశాల కంటే తక్కువ పన్నులు లేదా మెరుగైన రాయితీలు ఇస్తేనే ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరుగుతాయని తేల్చిచెప్పారు. చైనా, వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు తక్కువ ధరలతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తుతుంటే భారత ఉత్పత్తులపై అమెరికా భారీ సుంకాలు విధించి డీల్ చేసుకుందామంటే కుదిరే పనికాదని కుండబద్దలు కొట్టారు. గత దాదాపు ఏడాది కాలంగా ఈ చర్చల ప్రక్రియ ముందుకు వెనుకకూ ఊగిసలాడుతోంది. గతంలోనే ముసాయిదా పత్రాలు సిద్ధమయ్యాయని ఆర్భాటం చేసినప్పటికీ అమెరికా తన సొంత 'సెక్షన్ 301' విచారణలు, సాంకేతిక అడ్డంకులు అంటూ కాలయాపన చేస్తూ వచ్చింది. తమకు నచ్చినట్లు నిబంధనలు మార్చుకుంటూ పోవడమే అలవాటైన అగ్రరాజ్యానికి ఇప్పుడు భారత్ పెట్టిన నిబంధనలు ఒక పెద్ద సవాలుగా మారాయి. టెక్స్‌టైల్స్, ఇంజినీరింగ్, రసాయనాలు, వ్యవసాయ రంగాలకు చెందిన ఎగుమతిదారులకు అమెరికా మార్కెట్‌లో నిజమైన ప్రయోజనం దక్కితేనే డీల్ ఓకే అవుతుంది.. లేదంటే ఈ చర్చలు మరో ఏడాది పాటు నడిచినా ఆశ్చర్యం లేదు. మొత్తానికి ఇప్పటివరకు కేవలం అమెరికా డిమాండ్లను వింటూ వచ్చిన భారత ప్రభుత్వం.. ఇప్పుడు తన బేరసారాల శక్తిని సరిగ్గా ప్రదర్శించడం మొదలుపెట్టింది. వాషింగ్టన్ దయ తలస్తే తప్ప వ్యాపారం జరగదనే రోజులు పోయాయని, తమ ప్రయోజనాలు కాపాడనంత వరకు ఏ ఒప్పందమైనా కాగితాలకే పరిమితమవుతుందని భారత్ తేల్చేసింది. మరి భారత ప్రభుత్వం విసిరిన ఈ పన్నుల సవాలుకు.. ట్రంప్ సర్కారు ఎలాంటి సమాధానం ఇస్తుందో.. అసలు ఈ డీల్ ముగింపుకు వస్తుందో లేక మళ్లీ చర్చల సుడిగుండంలో చిక్కుకుంటుందో వేచి చూడాలి.

# 78 మీటర్ల నుంచి 350 మీటర్లకు.. శాటిలైట్ చిత్రాల్లో నేపాల్ వరద విధ్వంసం!



ప్రకృతి విలయతాండవంతో అతలాకుతలమైన నేపాల్‌కు అంతర్జాతీయ స్థాయిలో సహాయ హస్తాలు అందుతున్నాయి. భారీ వరదలు, కొండచరియలు, బురద ప్రవాహాలతో పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఎన్వీడియా భారీ విరాళాన్ని ప్రకటించింది. నేపాల్ పునరావాస, సహాయక చర్యలకు 10 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.100 కోట్లను అందిస్తున్నట్లు కంపెనీ సీఈవో జాన్సెన్ హువాంగ్ వెల్లడించారు. ఈ మొత్తాన్ని నేపాల్ ప్రధానమంత్రి డిజాస్టర్ రిలీఫ్ ఫండ్‌లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. విపత్తు సమయంలో బాధిత ప్రజలకు తక్షణ సహాయం అందించడంతో పాటు, దెబ్బతిన్న ప్రాంతాల పునర్నిర్మాణానికి ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇప్పటికే భారత్, చైనా, ప్రపంచ బ్యాంక్‌తో పాటు పలువురు ప్రైవేట్ దాతలు కూడా నేపాల్‌కు భారీగా సహాయం అందిస్తున్నారు.

**ఆరు రెట్లు పెరిగిన నది.. ఊహించని విధ్వంసం**

మరోవైపు నేపాల్‌లో జరిగిన విధ్వంసం తీవ్రతను తాజాగా వెలుగులోకి వచ్చిన శాటిలైట్ చిత్రాలు మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. ముఖ్యంగా త్రిశూలి నది ఒక్కసారిగా భారీగా ఉప్పొంగడం వల్లే నదీ పరివాహక ప్రాంతాల్లో అపార నష్టం జరిగినట్లు ఈ చిత్రాల ద్వారా తెలుస్తోంది. సాధారణంగా ఉన్న నదీ వెడల్పుతో పోలిస్తే వరదల సమయంలో త్రిశూలి నది ఏకంగా ఆరు రెట్లకు పైగా విస్తరించినట్లు శాటిలైట్ డేటా సూచిస్తోంది. దీంతో నదీ ప్రవాహం తన సాధారణ మార్గాలను దాటి చుట్టుపక్కల ప్రాంతాలను ముంచెత్తింది. రసువా, నువాకోట్, లలిత్‌పూర్ జిల్లాల్లోని అనేక గ్రామాలు ఈ వరదలకు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. మంచు, భారీ రాళ్లు, కొండచరియలు, బురద ప్రవాహాలు కలిసి జనావాసాలపై విరుచుకుపడ్డాయి. దీంతో ఇళ్లు, రహదారులు, వంతెనలు, ఇతర మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

**78 మీటర్ల నుంచి 350 మీటర్లకు..**

త్రిశూలి నది ఉగ్రరూపానికి నది వెడల్పులో వచ్చిన మార్పే నిదర్శనంగా నిలుస్తోంది. తిమురే ప్రాంతంలో సాధారణ పరిస్థితుల్లో సుమారు 78 మీటర్లుగా ఉన్న నది వెడల్పు వరదల సమయంలో ఏకంగా 350 మీటర్లకు పెరిగింది. అదే విధంగా స్యాబ్రుబెసి వద్ద సాధారణంగా 65 మీటర్లుగా ఉన్న నది వెడల్పు 300 మీటర్లకు చేరింది. చౌప్‌థోక్ వద్ద 65 మీటర్ల నుంచి ఏకంగా 443 మీటర్లకు విస్తరించింది. బట్టార్ ప్రాంతంలోనూ 91 మీటర్లుగా ఉన్న నది 309 మీటర్లకు పెరిగింది. ఈ గణాంకాలు వరద తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తున్నాయి. నది ప్రవాహం అనూహ్యంగా విస్తరించడంతో దాని పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తప్పించుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని స్థానిక పరిస్థితులు సూచిస్తున్నాయి.

**అంతర్జాతీయ సహాయం.. పునర్నిర్మాణంపై దృష్టి**

నేపాల్‌లో పరిస్థితి తీవ్రంగా మారడంతో అంతర్జాతీయ సమాజం నుంచి సహాయం పెరుగుతోంది. భారత్, చైనా వంటి పొరుగు దేశాలతో పాటు ప్రపంచ బ్యాంక్, ప్రైవేట్ సంస్థలు, దాతలు కూడా తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్వీడియా ప్రకటించిన రూ.100 కోట్ల విరాళం నేపాల్‌కు మరింత ఆర్థిక బలాన్ని అందించనుంది. ప్రస్తుతం అత్యవసర సహాయక చర్యలతో పాటు, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం నేపాల్ ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా మారింది. త్రిశూలి నది ఉగ్రరూపం చూపించిన తీరు భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను ఎదుర్కొనేందుకు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, వరద నిర్వహణ చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కూడా స్పష్టం చేస్తోంది.

# రూ.16 వేలతో 12 కిలోల గంజాయి కొనుగోలు: ప్రియురాలికి ఐఫోన్ కొనిచ్చేందుకు స్మగ్లర్‌గా మారిన ప్రేమికుడు

ప్రేమలో ఉన్నప్పుడు భాగస్వామిని సంతోషపెట్టడానికి ఖరీదైన కానుకలు ఇవ్వాలనుకోవడం సహజమే. కానీ ఆ ఆశ తీర్చుకోవడానికి చట్టవిరుద్ధమైన మార్గాన్ని ఎంచుకుంటే జీవితం ఏ మలుపు తిరుగుతుందో చెప్పడానికి ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనం. ప్రియురాలి చేతిలో మెరిసే ఐఫోన్ పెట్టాలనే కోరికతో ఒక యువకుడు గంజాయి స్మగ్లర్‌గా మారి చివరికి పోలీసుల లాఠీ దెబ్బలు తింటూ జైలు పాలయ్యాడు.



**ఒడిశా నుంచి హైదరాబాద్‌కి అక్రమ రవాణా**

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాకు చెందిన మిత్ర చైతన్య (21), హేమలత (20) అనే ఇద్దరు యువతీ యువకులు సులభంగా డబ్బు సంపాదించాలని పథకం వేశారు. ప్రియురాలికి ఎలాగైనా ఖరీదైన ఐఫోన్ కొనిచ్చి సర్ ప్రైజ్ చేయాలని భావించిన చైతన్య.. గంజాయి అక్రమ రవాణాను ఎంచుకున్నాడు. ప్రణాళిక ప్రకారం ఇద్దరూ ఒడిశాలోని 'పసుపులంక' ప్రాంతానికి వెళ్లారు. అక్కడ భగవాన్ హంతల్ అనే స్థానిక ఏజెంట్ వద్ద రూ.16 వేలు వెచ్చించి ఏకంగా 12 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. ఆ సరుకును హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయించి ఆ వచ్చిన లాభంతో ఐఫోన్ కొనాలని ఆశపడ్డారు.

**సినీ శైలిలో పోలీసులపైకి బైక్..**

ఒడిశా నుంచి ద్విచక్ర వాహనంపై గంజాయి మూటలతో బయలుదేరిన ఈ జంట వైరా రింగ్ సెంటర్ వద్దకు చేరుకుంది. అక్కడ అప్పటికే నిఘా ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ పోలీసులు వీరి వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులను చూడగానే ఖంగుతిన్న నిందితులు తప్పించుకునేందుకు యత్నించారు. సినిమా ఫైట్ సీన్‌ను తలపించేలా తమ బైక్‌తో నేరుగా పోలీస్ వాహనాన్ని అక్కడున్న సిబ్బందిని బలంగా ఢీకొట్టారు.

**చివరికి లొంగిపోయిన జంట**

ఈ అనూహ్య ఘటనలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో నిందితుల బైక్ కూడా అదుపుతప్పి కిందపడటంతో చైతన్య, హేమలత ఇద్దరూ గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న 12 కిలోల గంజాయిని.. బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

క్షణికావేశంలో ఈజీ మనీ కోసం చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎలాంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయో ఈ ఘటన హెచ్చరిస్తోంది. ఐఫోన్ కొనిచ్చి ప్రేమను చాటుకుందామనుకున్న ఆ యువకుడు ఇప్పుడు తీవ్రమైన క్రైమ్ కేసులో జైలు ఊచలు లెక్కపెడుతున్నాడు.

# భారత జీడీపీ నిజంగా ఎంత? 7.8% వృద్ధి వెనుక అసలు కథ ఇదేనా?




భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటును సాధించిందనే వార్త దేశ వ్యాప్తంగా ఆర్థిక రంగంలో ఒక కొత్త ఆశను, ఉత్సాహాన్ని నింపింది. కేంద్ర ప్రభుత్వం ఈ గణాంకాలను ముందస్తుగా ప్రదర్శిస్తూ భారత ఆర్థిక మూలాలు ఎంతో దృఢంగా ఉన్నాయని సమర్థించుకుంటోంది. అయితే వార్తా పత్రికల్లో మెరిసే ఈ ఒకే ఒక్క హెడ్‌లైన్ సంఖ్య వెనుక ఉన్న సంక్లిష్టమైన గణాంకాలను, అంతర్గత ఆర్థిక పరిణామాలను లోతుగా పరిశీలిస్తే కొన్ని కీలకమైన సందేహాలు, సవాళ్లు స్పష్టంగా కనిపిస్తాయి. ముఖ్యంగా కేంద్ర మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ వంటి సీనియర్ నిపుణులు ఈ గణాంకాల ప్రామాణికతపై లేవనెత్తిన విశ్లేషణలు ఇప్పుడు ఆర్థిక వేత్తల మధ్య పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి.

**7.8 శాతం.. కానీ బేస్ ఎంత?**

జీడీపీ వృద్ధి రేటును అర్థం చేసుకోవాలంటే ప్రస్తుత ఏడాది గణాంకాలతో పాటు గత ఏడాది గణాంకాలను కూడా పరిశీలించాలి. ఎందుకంటే వృద్ధి రేటు ఒక బేస్‌పై ఆధారపడి ఉంటుంది. గత ఏడాది లెక్కలను తరువాత భారీగా సవరించినట్లయితే ప్రస్తుత ఏడాది వృద్ధి శాతం సహజంగానే ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది.

గార్గ్ విశ్లేషణలో ఇదే ప్రధాన అంశంగా కనిపిస్తోంది. గత ఏడాది జీడీపీ వృద్ధి అంచనాను 6.9 శాతానికి సవరించడం.. అలాగే ప్రస్తుత ధరల వద్ద గత ఏడాది తొలి త్రైమాసిక జీడీపీని సుమారు రూ.86 లక్షల కోట్ల నుంచి రూ.80 లక్షల కోట్లకు తగ్గించడం వంటి మార్పులను ఆయన ప్రస్తావించారు.

ఇక్కడ ఒక విషయం స్పష్టంగా చెప్పాలి. 2.6 శాతం అనేది అధికారిక జీడీపీ వృద్ధి రేటు కాదు. గత ఏడాది బేస్‌లో జరిగిన మార్పులను ఆధారంగా చేసుకుని గణాంకాల ప్రభావాన్ని వివరించేందుకు ఉపయోగిస్తున్న లెక్క మాత్రమే. కాబట్టి 7.8 శాతం అధికారిక వృద్ధి రేటును నేరుగా 2.6 శాతంగా మార్చడం సరైన విశ్లేషణ కాదు.

**తయారీ రంగం ఎందుకు కీలకం?**

భారత ఆర్థిక వ్యవస్థకు తయారీ రంగం అత్యంత కీలకం. ఎందుకంటే ఇది పెట్టుబడులు, ఎగుమతులు, ఉపాధి, సరఫరా గొలుసులు వంటి అనేక అంశాలతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయం, గనుల రంగాలు మెరుగైన పనితీరు కనబరిచినా, తయారీ రంగంలో రక్షిత స్థాయిలో బలం కనిపించకపోతే ఆర్థిక వృద్ధి నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతాయి.

ప్రభుత్వ మూలధన వ్యయం పెరగడం ఆర్థిక వ్యవస్థకు సానుకూల అంశమే. మౌలిక సదుపాయాలపై పెట వయ్యుబడులు భవిష్యత్తులో ఉత్పాదకతను పెంచగలవు. కానీ అదే సమయంలో ప్రైవేట్ పెట్టుబడులు, తయారీ కార్యకలాపాలు, వినియోగ డిమాండ్ కూడా బలపడాల్సిన అవసరం ఉంది.

**అసలు పరీక్ష.. సామాన్యుడి జేబులో డబ్బుందా?**

ఒక దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందో లేదో తెలుసుకోవడానికి కేవలం జీడీపీ వృద్ధి రేటు సరిపోదు. ప్రజల ఆదాయం ఎలా పెరుగుతోంది? ఉద్యోగాలు ఎన్ని సృష్టించబడుతున్నాయి? కుటుంబాల వినియోగ సామర్థ్యం ఎంత ఉంది? గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి ఎలా ఉంది? అనే ప్రశ్నలకు కూడా సమాధానాలు కావాలి. ఇక్కడే గార్గ్ లేవనెత్తిన వినియోగ డిమాండ్ అంశం ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ప్రభుత్వ వ్యయం పెరిగినా, సాధారణ ప్రజల చేతుల్లో ఖర్చు చేయడానికి తగినంత ఆదాయం లేకపోతే ఆర్థిక వృద్ధి విస్తృతంగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చకపోవచ్చు.

**7.8% వృద్ధి సరిపోతుందా?**

భారతదేశం వంటి భారీ జనాభా, యువత ఎక్కువగా ఉన్న ఆర్థిక వ్యవస్థకు అధిక వృద్ధి రేటు అవసరం. అయితే 7.8 శాతం జీడీపీ గ్రోత్ రేటు అంటే ప్రతి కుటుంబం ఆదాయం 7.8 శాతం పెరిగిందని అర్థం కాదు. జీడీపీ అనేది దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువులు, సేవల విలువను కొలిచే సూచిక. అందువల్ల జీడీపీతో పాటు తలసరి ఆదాయం, వాస్తవ వేతనాలు, ఉపాధి, వినియోగం, ప్రైవేట్ పెట్టుబడులు, తయారీ రంగం పనితీరు వంటి సూచికలను కూడా కలిపి చూడాలి.

మొత్తంగా చూస్తే 7.8 శాతం వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతమే. కానీ ఆ ఒక్క సంఖ్యతో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా బలంగా ఉందని తేల్చడం తొందరపాటు. గత గణాంకాల సవరణలు ఎందుకు జరిగాయి? వినియోగ డిమాండ్ ఎందుకు బలహీనంగా ఉంది? తయారీ రంగం ఎంతవరకు పుంజుకుంటోంది? ఉపాధి, ఆదాయాలు ఎలా ఉన్నాయి? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లభించినప్పుడే భారత వృద్ధి ఎంత నాణ్యమైనదో అర్థమవుతుంది. హెడ్‌లైన్‌లో కనిపించే 7.8 శాతం కంటే.. ఆ వృద్ధి సామాన్యుడి జీవితంలో ఎంత కనిపిస్తోంది అన్నదే అసలు కొలమానం.

# మోస్ట్ బ్యూటిఫుల్ 'పవర్'లిఫ్టర్.. 45 కిలోలే.. కానీ 140 కిలోల డెడ్‌లిఫ్ట్‌తో ఔరా!




సాధారణంగా పవర్‌లిఫ్టింగ్ అనగానే భారీ కాయం, కొండంత బలం, గంభీరమైన శరీరాకృతి ఉన్న అథ్లెట్లే గుర్తుకొస్తారు. కానీ ఆ అంచనాలను పటాపంచలు చేస్తూ చలాకీతనం, అమాయకపు చిరునవ్వుతోనే కొండంత బరువులను సునాయాసంగా ఎత్తేస్తోంది ఒక భారతీయ యువతి. ఆమే 21 ఏళ్ల భారత యువ పవర్‌లిఫ్టర్ కేయా కునాల్ బెనర్జీ. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈమె పేరు మారుమోగిపోతోంది.

**అంతర్జాతీయ వేదికపై రజత వెలుగులు**

దక్షిణాఫ్రికాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన 'ఐపీఎఫ్ వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్స్'లో కేయా కునాల్ బెనర్జీ భారత పతాకాన్ని ఎగురవేశారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన దిగ్గజ అథ్లెట్లతో పోటీపడి, తన విభాగంలో అద్భుతమైన ప్రదర్శనతో రజత పతకం సాధించారు. ఈ పోటీల్లో కేయా ప్రదర్శించిన ఒక డెడ్‌లిఫ్ట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తోంది. కేయా శరీర బరువు కేవలం 45.7 కిలోలు. కానీ పోటీలో ఆమె ఏకంగా 140 కిలోల బరువును డెడ్‌లిఫ్ట్ చేసి అక్కడి న్యాయనిర్ణేతలను, ప్రేక్షకులను విస్తుపోయేలా చేశారు. అంటే తన సొంత బరువు కంటే దాదాపు మూడు రెట్లకు పైగా బరువును ఆమె ఎత్తడం విశేషం.

**బలం వెనుక కఠోర శ్రమ**

పవర్‌లిఫ్టింగ్‌లో కేవలం బాహుబలం ఉంటే సరిపోదు. దానికి సరైన టెక్నిక్, ఏకాగ్రత, క్రమశిక్షణ, మానసిక ధైర్యం తోడవ్వాలి. రోజువారీ కఠోర సాధనతోనే కేయా ఈ స్థాయికి చేరుకున్నారు. 45 కిలోల విభాగానికి చెందిన అథ్లెట్ అంత పెద్ద బరువును అలవోకగా లేపడం ఆమె వెనుకున్న అనితర సాధ్యమైన శ్రమకు నిదర్శనం.

**సోషల్ మీడియాలో 'బుట్టబొమ్మ' అంటూ ప్రశంసలు**

పోటీలలో ఆమె మెరుపులు, అమాయకమైన ముఖకవళికలు, లిఫ్ట్ చేశాక ఇచ్చే కాన్ఫిడెంట్ స్మైల్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. నెటిజన్లు ఆమెను 'మోస్ట్ బ్యూటిఫుల్ పవర్‌లిఫ్టర్' అని, 'బుట్టబొమ్మ' అని కొనియాడుతున్నారు. అందానికి, అపారమైన బలపరాక్రమాలకు కేయా సరైన నిదర్శనమని కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

బాహ్య సౌందర్యం కంటే అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధించిన రజత పతకం.. చూపించిన క్రీడా పటిమ భారత క్రీడారంగానికి గర్వకారణం. ఈ వైరల్ గుర్తింపు ఆమెకు మున్ముందు ఒలింపిక్స్, ఇతర అంతర్జాతీయ వేదికలపై మరిన్ని పతకాలు సాధించేందుకు గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

ప్రపంచం రెండు 'శాశ్వత యుద్ధాల' పట్ల విసిగిపోయినా, వాటిని ప్రారంభించిన పుతిన్, ట్రంప్‌లకు మాత్రం ముగించడం తెలియనట్టు కనిపిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం నాలుగున్నరేళ్లు దాటగా, ఇరాన్‌పై అమెరికా దాడులు ఆరు నెలలుగా ఆగీ, మళ్లీ కొనసాగుతున్నాయి. అయినా.. ఇద్దరు నేతలు మాత్రం వాటిని ఎలా ముగించాలో తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. మొదటి యుద్ధం ఇప్పటికే నాలుగున్నరేళ్లు దాటగా, రెండోది ఆరు నెలలుగా ఆగుతూ, మళ్లీ మొదలవుతూ కొనసాగుతోంది. దీని ప్రభావం ఎంతగా విస్తరించిందంటే, ప్రధాన ఆర్థిక వ్యవస్థలు తడబడుతూ, జీవన వ్యయం, ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ, యావత్ ప్రపంచమే దాని భారాన్ని మోస్తోంది. భూభాగ ప్రతీకారం కోరుకుంటున్న రష్యాలోని నిరంకుశ పాలకుడు, ప్రపంచంలోనే అత్యంత అస్థిర ప్రాంతంలో ఒక దేశాన్ని అణ్వాయుధాలతో సన్నద్ధం కాకుండా అడ్డుకోవాలని చూస్తున్న ప్రపంచ పోలీసు –ఈ ఇద్దరూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తాకట్టుగా పెట్టుకున్నారు. శాశ్వత యుద్ధాలను ఆపాల్సిన అవసరం గురించి నెమ్మదిగా గుసగుసలాడటం తప్ప, ఈ ఇద్దరిపైనా ఒత్తిడి తెచ్చి యుద్ధాలు ఆపించి ప్రపంచాన్ని శాంతియుతంగా వదిలేయమని ఒప్పించడంలో ప్రపంచ నాయకులు విఫలమయ్యారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై దాడికి ఆదేశించారు, కేవలం కొద్ది రోజుల సైనిక చర్యతోనే డొనెత్స్క్‌ను వశం చేసుకోగలమన్న అంచనాతో. అయినా, రష్యా సైన్యం ఇప్పటికీ యుద్ధభూమిలో కూరుకుపోయి, తేలికగా భర్తీ చేయలేనంతమంది సైనికులను కోల్పోతోంది. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ పది లక్షలకుపైగా మరణించారని అంచనా. రష్యా ఇప్పటికే ఉక్రెయిన్ భూభాగంలో దాదాపు 20 శాతాన్ని ఆక్రమించుకుంది. ఉత్తర కొరియా నుంచి 15,000 మంది సైనికులను రష్యాకు పంపడం ద్వారా పుతిన్ తన బలగాలను భర్తీ చేసుకుంటుండగా, ఉక్రెయిన్ మాత్రం దూర శ్రేణి డ్రోన్ దాడులతో రష్యా చమురు శుద్ధి సామర్థ్యంలో 40 శాతాన్ని దెబ్బతీయగలిగింది. కోవిడ్–19 మహమ్మారి తెచ్చిన ఆర్థిక మాంద్యం నుంచి కోలుకుంటున్న ప్రపంచం ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలోనే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించింది.

తన పూర్వాధికారుల మాదిరిగా దేశాన్ని యుద్ధంలోకి లాగబోనని, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, భారత్–పాకిస్తాన్ ఘర్షణతో సహా భూమిపై ప్రతి యుద్ధాన్నీ ముగిస్తానని వాగ్దానం చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పటికీ ఇరాన్‌పై అడపాదడపా బాంబు దాడులు కొనసాగిస్తున్నారు. హర్మూజ్ జలసంధిపై నౌకా దిగ్బంధనం నుంచి ఆంక్షలతో ఆర్థిక దిగ్బంధనానికి, మళ్లీ బాంబులు, ఆధునిక యుద్ధతంత్రంలోని అత్యాధునిక క్షిపణులు, డ్రోన్లకు మారుతూ ఆయన వైఖరి తరచూ మారుతోంది. ఆగస్టు 17న గడువు ముగిసిన తాత్కాలిక కాల్పుల విరమణను పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టం చేస్తూ, ఇరాన్ లొంగిపోవాలని ట్రంప్ డిమాండ్ చేయడం గమనార్హం. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు అడ్డుపడితే ఒమన్‌పైనా బాంబులు వేస్తానని ఆయన బెదిరించగా, చర్చల ద్వారా శాశ్వత శాంతి సాధించే ప్రయత్నాలు నిలిచిపోవడంతో తాము పూర్తి దూకుడు వైఖరికి మారుతామని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు ప్రకటించారు. దౌత్యం విఫలమైతే జలసంధిపై

## అంతంకాని యుద్ధాలు!

అమెరికా నౌకా దిగ్బంధనాన్ని ఛేదించేందుకు "సకాలంలో, కచ్చితమైన" సైనిక దాడి చేస్తామనీ హెచ్చరించారు. ఇరాన్ అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం, దాని క్షిపణి ఉత్పత్తిని అంతం చేయడం, నౌకాదళం, వైమానిక దళాన్ని నిర్మూలించడం, గాజాలో హమాస్, లెబనాన్‌లో హిజ్బుల్లా, యెమెన్‌లో హూతీలవంటి ప్రాంతీయ మిత్రపక్షాలకు ఇరాన్ నిధులు అందించడాన్ని ఆపడం అనే స్పష్టమైన లక్ష్యాలతో ట్రంప్ ఈ యుద్ధాన్ని ప్రారంభించారు. నాలుగు వారాలుగా అంచనా వేసిన ఈ యుద్ధం ఆరు నెలలకు చేరినా, ఆయన లక్ష్యాల్లో చాలా స్వల్ప భాగమే నెరవేరి ఉండొచ్చు, కానీ వియత్నాం లేదా అఫ్గానిస్తాన్‌లో మాదిరిగా ఒక నిష్క్రమణ ప్రణాళికను కనుగొనలేకపోతున్నారు, తన శక్తిమంతమైన సైన్యం మరోసారి యుద్ధంలో గెలవలేకపోయిందని అమెరికా అంగీకరించాల్సి వచ్చినా సరే. అసమాన యుద్ధాన్ని తెలివిగా పోరాడుతున్న స్థితిస్థాపక దేశాన్ని అమెరికా ఎదుర్కొంది. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదోవంతు, గల్ఫ్‌నుంచి లోపలికి, బయటికి వెళ్లే అన్ని సరుకుల రవాణాను హర్మూజ్ జలసంధిని ఒక బేరసారాల సాధనంగా మార్చడం ద్వారా ఇరాన్ కుదించగలిగింది, దీంతో నియంత్రణను తిరిగి చేజిక్కించుకునేందుకు ట్రంప్ అసాధారణ చర్యలు తీసుకోవాల్సి వచ్చింది, ఆయన బలగాలు అయిష్టంగా ఉన్న చమురు ట్యాంకర్లను జలసంధి గుండా ఎస్కార్ట్ చేస్తున్నాయి. ఇదే సమయంలో, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నంలో భాగంగా, రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదర్చడానికి ఆగస్టు మధ్యలో అలాస్కాలో పుతిన్‌తో ట్రంప్ సమావేశమయ్యారు. అయితే డొనెత్స్క్ ప్రాంతం మొత్తం నుంచి ఉక్రెయిన్ వైదొలగాలన్న రష్యా డిమాండ్‌కు జెలెన్‌స్కీ అంగీకరించకపోవడంతో ఆ చర్చలు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

ఉక్రెయిన్ నుంచి డొనెత్స్క్‌ను రష్యా తీసుకోకపోతే తన స్వదేశీయులే తనను ఉరితీస్తారేమోనని భయపడుతున్నానని చెప్పిన పుతిన్, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని యుద్ధాన్ని విస్తరించాలని బెదిరించడమే కాకుండా, అమెరికా యుద్ధనౌకలను ఎదుర్కొనే క్షిపణి సామర్థ్యంతో ఇరాన్‌ను ఆయుధసన్నద్ధం చేయడంలోనూ సాయపడుతున్నారు. అమెరికా సైనిక స్థావరాలపై గూఢచార సమాచారాన్ని రష్యా ఇరాన్‌కు అందిస్తోందన్న జెలెన్‌స్కీ ఆరోపణను ట్రంప్ తోసిపుచ్చినా, ఇరు యుద్ధాల మధ్య పరోక్ష అనుసంధానం ఉందన్న అనుమానాలు మాత్రం బలపడుతూనే ఉన్నాయి. ఇదిలావుండగా, ఇజ్రాయెల్ దాడి వైఖరినే కొనసాగిస్తూ, అప్పుడప్పుడు గాజాలో దాడులు చేస్తూ ఇప్పటికీ పౌరులను చంపుతోంది. పుతిన్, ట్రంప్‌లకు తమ సొంత ప్రజలు కేవలం మృతదేహాల సంచుల రూపంలోనే కాకుండా, మరెన్నో రకాలుగా బాధపడుతున్నారన్న విషయం పెద్దగా పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. అమెరికన్లు పెట్రోల్ బంకుల వద్ద, సూపర్‌మార్కెట్లలో నిత్యావసరాలకు ఎక్కువ చెల్లిస్తుండగా, యుద్ధం మొదలైనప్పటి నుంచి యువకులు గుంపులుగా దేశం విడిచి పారిపోతున్నా రష్యన్లు ద్రవ్యోల్బణంతో పోరాడుతున్నారు. హర్మూజ్ జలసంధిని నిర్వహించే విషయంలో ఇరాన్, ఒమన్ దాదాపు ఒక అవగాహనకు చేరువయ్యారన్న వార్తలు వస్తున్నా, పూర్తిస్థాయి ఒప్పందం ఇంకా కుదరలేదు. ఈ 'శాశ్వత యుద్ధాలకు' ఎప్పటికైనా ముగింపు ఉంటుందా? అని ప్రపంచం ఇప్పటికీ ఆశ్చర్యపోతూనే ఉంది!!

## పనికొచ్చే పలుకు




## నగుబాటు నిషేధం!

ఆస్ట్రేలియా తీసుకొచ్చిన '16 ఏళ్లలోపు సోషల్ మీడియా నిషేధం' ప్రయోగం.. ఆంక్షలు పెడితే సమస్య పరిష్కారమవుతుందన్న భ్రమను కరిగిస్తోంది. నిషేధం మొదట్లో పిల్లల సోషల్ మీడియా వాడకం తగ్గినా.. ఇప్పుడు మళ్లీ పాతస్థాయికి చేరుతోంది. వీపీఎన్‌లు, తప్పుడు వయస్సు వివరాలు వంటి సాంకేతిక మార్గాలతో చిన్నారులు ఆంక్షలకు చిల్లు పెడుతున్నారు. నిషేధానికి అందని వాట్సాప్ వంటి వేదికలకు పిల్లల మళ్లింపు కొత్త సవాళ్లను తెస్తోంది. చట్టం కంటే వేగంగా టెక్నాలజీ దూసుకెళ్తుండటంతో.. చిన్నారుల డిజిటల్ భద్రతకు ప్రపంచ దేశాల ముందున్న సవాలు మరింత సంక్లిష్టమవుతోంది.

16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన చట్టం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. నిషేధం అమల్లోకి వచ్చిన కొత్తలో వాడకం తగ్గినా, ప్రస్తుతం మళ్లీ పాతస్థాయికే చేరుకుందని పేరంటల్ కంట్రోల్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'కస్టోడియా' తెలిపింది.

ఆంక్షలను అధిగమిస్తున్న సాంకేతికత

సైబర్ బుల్లీయింగ్, హానికరమైన అల్గారిథమ్‌ల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఆస్ట్రేలియా డిసెంబర్‌లో ఈ చట్టాన్ని తెచ్చింది. బ్రిటన్, ఫ్రాన్స్‌వంటి దేశాలు సైతం ఇదే తరహా నిబంధనలను పరిశీలిస్తున్నాయి. అయితే, తొలి నెలల్లో వినియోగం క్రమంగా తగ్గినప్పటికీ, ఇప్పుడు టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి యాప్‌లను పిల్లలు తిరిగి విస్తృతంగా వాడుతున్నారు.

ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫారమ్ టిక్‌టాక్‌ను 13 నుంచి 15 ఏళ్ల వయస్సున్న వారిలో 25.9 శాతంమంది ఇప్పటికీ వినియోగిస్తున్నారు. నిషేధానికి ముందున్న శాతంతో పోలిస్తే ఇది కేవలం ఒక్క శాతం మాత్రమే తక్కువ. ఇక 10నుంచి 12 ఏళ్ల వయస్సున్న పిల్లల వినియోగం అయితే నిషేధానికి ముందున్న స్థాయికి కేవలం 0.06 శాతం సమీపంలోకి వచ్చేసింది.

వీపీఎన్, నకిలీ వయస్సుతో ట్రిక్స్

"పిల్లలు వీపీఎన్ వాడుతూ తమ లొకేషన్‌ను మార్చడం లేదా వయస్సును తప్పుగా నమోదు చేయడం ద్వారా ఈ యాప్‌లలోకి ప్రవేశిస్తూ ఉండవచ్చు. నిబంధనలు క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేయకపోవడమే దీనికి ప్రధాన కారణం" అని కస్టోడియో నిపుణురాలు యాస్మిన్ లండన్ స్పష్టం చేశారు.

ఈ ఆంక్షలు వర్తించని 'వాట్సాప్' వైపు పిల్లల దృష్టి మరింత మళ్లిందని నివేదిక పేర్కొంది. నెలకు కనీసం ఒకసారైనా ఐదు నిమిషాల కంటే ఎక్కువ సమయం ప్లాట్‌ఫారమ్‌లను వాడిన పిల్లల డేటాను విశ్లేషించి కస్టోడియో ఈ గణాంకాలను రూపొందించింది. జూన్‌లో వెలువడిన పరిశోధనా పత్రం కూడా టీనేజర్లు సోషల్ మీడియాకు దూరంగా ఉన్నారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

గ్లోబల్ రెవెన్యూలో జరిమానాకు న్యూజిలాండ్ సిద్ధం

ఈ సవాళ్ల నడుమ ఇతర దేశాలు మరింత కఠిన వైఖరిని అవలంబిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించే మెటా వంటి సంస్థలకు వాటి గ్లోబల్ రెవెన్యూలో 10 శాతం వరకు జరిమానా విధించేలా చట్టం తెస్తామని న్యూజిలాండ్ ప్రభుత్వం వెల్లడించింది.


# హిమాలయాలపై ఓ కన్నీయాలి!



ఇటీవలి హిమాలయ విషాదం నుంచి బతికి బయటపడినవారి జాబితా బాధాకరంగా, నెమ్మదిగా పెరుగుతుండగా, భారీ వర్షాలు మోసుకొచ్చిన మేఘాలు ఇష్టం లేకుండానే వెనక్కి తగ్గుతున్నాయి. వాతావరణ మార్పుల నిరంకుశత్వం నుంచి ఎప్పటికైనా ఉపశమనం దొరుకుతుందా? ప్రపంచం తనను తాను రక్షించుకోవడానికి ఏకమవుతుందా? అని ప్రజలు ప్రశ్నించడం మొదలెట్టారు. ఆశాజనకమైన సంకేతాలలో ఒకటి –హిమాలయ కొండచరియల విరుపునకు కేంద్రబిందువుగా భావిస్తున్న ప్రదేశాన్ని ఒక చైనా–టిబెటన్ డ్రోన్ గుర్తించిందన్న వాదన. మరొకటి –నేపాల్, భూటాన్‌లకు లండన్ కేంద్రంగా పనిచేసే సేవ్ ద చిల్డ్రన్ ఫండ్ కంట్రీ డైరెక్టర్ తారా చెత్రీ ఇచ్చిన నివేదిక –సుమారు 600మంది రక్షించిన పిల్లలను తాత్కాలిక శిబిరాలకు తరలించారని. ఇళ్లు, కుటుంబాలు కొట్టుకుపోయిన తర్వాత కూడా వారు బతికి బయటపడటం, పేదరికంతో, భూపరివేష్టితమై ఉన్న ఈ హిమాలయ దేశం క్రూరమైన భౌగోళిక పరిస్థితిని దాటి పైకి లేవాలన్న సంకల్పానికి నిదర్శనం. అంటే, ప్రకృతితో నిరంతర పోరాటమే దాని విధి. ఆగస్టునాటి ఈ విపత్తు అత్యంత తీవ్రమైనదేమీ కాదు. నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ, కేవలం 2018–2024 మధ్యే 32,000కు పైగా వేర్వేరు ఘటనలను నమోదు చేసింది, భూకంపాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం, హిమపాతాలు, హిమానీనద విస్ఫోటనాలతో సహా విస్తృత శ్రేణి ప్రమాదాల్లో దాదాపు 3,700 మంది మరణించారు. అయితే, నేపాలీయుల, బహుశా టిబెటన్ల జ్ఞాపకాల్లోనూ శాశ్వతంగా నిలిచిపోయిన ఘటన మాత్రం 2015నాటి గోర్ఖా భూకంపమే. అప్పుడు 8,896 మంది మరణించగా, నష్టం సుమారు 700 కోట్ల డాలర్లు. అంటే అప్పటి నేపాల్ ఆర్థిక వ్యవస్థలో దాదాపు మూడోవంతుగా అంచనా. అది రాతిపతనం–హిమపాతం, గాలి పేలుడును కూడా ప్రేరేపించి, 11,253 అడుగుల ఎత్తులో ఉన్న ఒకప్పటి సుందర హిమాలయ గ్రామం లాంగ్‌టాంగ్‌ను నేలమట్టం చేసి, 350మందికిపైగా ప్రాణాలు బలిగొంది.

ఆగస్టు 26నాటి ఆకస్మిక వరదలు, గత 30 ఏళ్లలో ఈ అల్లకల్లోల హిమాలయ దేశ చరిత్రలోనే రెండో అతిపెద్ద ప్రకృతి విపత్తుగా అంచనా వేస్తున్నారు. విధ్వంసం స్థాయిని బట్టి మృతుల సంఖ్య మరింత పెరిగే భయాలు వ్యక్తమవుతున్నాయి. నేపాల్ ఒక్కటే 2,400 మందికిపైగా గల్లంతైనట్టు నివేదిస్తోంది. దాదాపు 300 మంది భారతీయ పర్యాటకులతో సహా వేలాదిమంది ఇంకా కనిపించకుండా పోయారు. వీరిలో పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన 32మంది తీర్థయాత్రికుల బృందం కూడా ఉంది. వీరు 'చలో జాయి ట్రావెల్ క్లబ్'తో నమోదు చేసుకుని, నేపాల్–చైనా టిబెట్ స్వయంప్రతిపత్త ప్రాంతం (టీఏఆర్) మధ్య సరిహద్దును దాటినట్టు తెలుస్తోంది. అయితే, టీఏఆర్ లేదా చైనా రికార్డుల్లో వారి ఆచూకీ కనిపించడం లేదు. మానవ విషాదపు భారీ కోణంపైనే దృష్టి ఇంకా కేంద్రీకృతమై ఉన్నా, డజన్ల కొద్దీ వంతెనలను పునర్నిర్మించాల్సి రావడం, వేలాది, బహుశా లక్షలాది ఇళ్లను నిర్మించాల్సి రావడం, ఆగ్రహోదగ్ర వరద జలాలు ఉధృత నదులుగా మార్చేసిన రహదారులను మళ్లీ వేయాల్సి రావడం అనివార్యమైనప్పుడు, దృష్టి క్రమంగా ఆర్థిక కోణంవైపు మళ్లుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం, భౌతిక నష్టం 130 కోట్ల డాలర్లుగా ఉండగా, పునర్నిర్మాణానికి "కొన్ని బిలియన్ డాలర్లు" ఖర్చవుతుందని నేపాల్ ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లే హెచ్చరించారు. అదే సమయంలో, తూర్పు హిమాలయ ప్రజలను ఇలాంటి పెరుగుతున్న విధ్వంసాల నుంచి తప్పించడానికి సమన్వయంతో కూడిన సమర్థ చర్యల కోసం డిమాండ్ పెరుగుతోంది. కాఠ్మాండు కేంద్రంగా పనిచేసే 'లీఫ్ హాలిడేస్' ట్రావెల్, ట్రెక్కింగ్ సంస్థ నిర్వాహకుడు గోపాల్ థాపా, హిందువులకు పవిత్రమైన కైలాస–మానససరోవర్ యాత్రకు టిబెట్‌కు తీసుకెళ్తున్న నలుగురు సింగపూర్ వాసులతో సహా 55మందిని గుర్తించడానికి హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకున్నారు. ఆగస్టు 26 ఉదయం బృంద నాయకుడు చివరిసారి మాట్లాడినప్పుడు, ఆ బృందం నేపాల్–చైనా సరిహద్దులోని గ్యిరోంగ్ పోర్ట్ కాంప్లెక్స్ లోపల ఉంది. వారు నేపాల్ వైపు వలస తనిఖీలు పూర్తి చేసుకుని, టిబెట్ వైపు మిగిలిన లాంఛనాలను పూర్తి చేయడానికి క్యూలో నిలబడి ఉన్నారు. ఈ 55 మంది బృందం విభిన్న జాతీయతల మిశ్రమం. 24 మంది మలేషియన్లు, నలుగురు సింగపూర్ వాసులు, ఏడుగురు ఉక్రెయిన్లు, ఒక ఇటాలియన్, ముగ్గురు అమెరికన్లు, ఇద్దరు బ్రిటిష్ వారు, ఒక బెలారసియన్, 13మంది నేపాలీయులు ఉన్నారు. "55మంది గల్లంతవడం చిన్న విషయం కాదు" అని థాపా అన్నారు. తన బృంద సభ్యులను గుర్తించడానికి, పరిస్థితిని అంచనా వేయడానికి తానే స్వయంగా సుమారు 3,000 డాలర్లు వెచ్చించి హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకున్నానని ఆయన చెప్పారు. సంక్షోభం అభివృద్ధి చెందుతున్న తీరును చూసిన థాపా, దీనికి ఆశ్చర్యపోవడం లేదు. అయితే, మానవ స్వభావంలోని స్థితిస్థాపకతను నమ్ముతూ, అన్ని అసంభావ్యతలకు వ్యతిరేకంగా ఆశిస్తూ, బతికున్నవారిని రక్షించడానికి ప్రయత్నిస్తున్న నేపాల్ అధికారుల నుంచి ఏదైనా శుభవార్త కోసం ఆయన వేచి చూస్తున్నారు. "55 మందిలో కనీసం ఒక్కరైనా, ఇద్దరైనా, బహుశా పదిమందైనా బతికి ఉంటారని ఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు. "కనీసం ఒక్కరు..." అని ఆయన పేర్కొన్నారు.

ఇదిలావుండగా, నేపాల్‌లో సంభవించిన విపత్తుకర ఆకస్మిక వరదల అనంతరం హిమానీనదాలు, హిమానీనద సరస్సులు, నదులను పర్యవేక్షించడానికి నిధులు, పరిశోధన, సిబ్బందితో సాయపడాల్సిన భారత్, చైనా, నేపాల్, అమెరికాలను చేర్చి అత్యవసర చర్చలు జరపాలని ఆందోళన చెందుతున్న పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. "హిమాలయ ప్రాంతం అంతటా ప్రభుత్వాలు హిమానీనదాలు, హిమానీనద సరస్సులు, వాలులు, నదులపై నిరంతర, వాస్తవ–సమయ, స్థానిక–స్థాయి పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి" అని నేషనల్ అలయెన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్, నేషనల్ అలయెన్స్ ఫర్ క్లైమేట్ అండ్ ఎకనామిక్ జస్టిస్, ఆల్–ఇండియా రివర్స్ ఫోరమ్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. హిమాలయాల్లో సంభవించిన ఈ మరణాలు, విధ్వంసాన్ని "మరో ప్రకృతి విపత్తుగా కొట్టిపారేయకూడదు" అని అది స్పష్టం చేసింది. ఎవరైనా దీన్ని పట్టించుకుంటారా? డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా అయినా పట్టించుకుంటుందా? హిమాలయాలు వేర్వేరు దేశాల సరిహద్దులను గుర్తించవు, అవి ఒకే సజీవ శిల అని ఇప్పటికే స్పష్టమైంది. ఇప్పుడు ప్రపంచం కూడా ఆ సత్యాన్ని గుర్తించి, సరిహద్దులకు అతీతంగా సమన్వయంతో స్పందించాల్సిన తరుణం ఆసన్నమైంది. లేకుంటే, ఈ 'మంచు కన్నీళ్లు' మరిన్ని ప్రాణాలను బలిగొంటూనే ఉంటాయి!! ▪



విజయం సాధించినట్లు నటించడం వేరు. నిజంగా విజయవంతం కావడం వేరు. నటించడానికి జనం చూడటం అవసరం. కానీ విజయం సాధించడానికి ఎవరూ చూడనప్పుడు ఉండే క్రమశిక్షణ ముఖ్యం. ఇతరులను నమ్మించడానికి డబ్బు వృథా చేయడం ఆపేసి, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా విజయాన్ని చాటి చెప్పేలా మీ జీవితాన్ని నిర్మించుకోండి. నిజమైన విజయం చప్పట్ల కోసం కాదు.. మనలో మనం గెలిచినప్పుడు మొదలవుతుంది. ఆర్భాటం తగ్గిన కొద్దీ.. సాధన పెరుగుతుంది, ఫలితం మాట్లాడుతుంది. ఎవరూ చూడనప్పుడు వేసిన అడుగులే.. ఒకరోజు అందరూ చూసే విజయంగా మారతాయి.

-మహాదేవ


## వింతల్లో వింతలు

### అసలు దొంగలు వేరు బాసూ..!



అమెరికాలోని ఫ్లోరిడాలో ఓ బేకరీనుంచి భారీగా సినమన్ రోల్స్ కనిపించకుండా పోవడంతో యజమాని షాక్‌కు గురయ్యారు. వాటి విలువ ఏకంగా 3,100 డాలర్లు ఉండటంతో, డెలివరీ డ్రైవర్‌పైనే దొంగతనం ఆరోపణలు చేశారు. విషయం పోలీసుల వరకు వెళ్లడంతో అసలు నిజం బయటపడింది. ఆ పేస్ట్రీలు దొంగతనానికి గురికాలేదని, మరో కారణంతో అవి అక్కడినుంచి తరలిపోయినట్టు తేలింది. చివరికి ఈ ఘటనలో 'బోర్డర్ పెట్రోల్'కు సంబంధించిన ట్విస్ట్ వెలుగులోకి రావడం వైరల్‌గా మారింది.

# మనం వాడుతున్న ప్రోబయోటిక్ ట్యాబ్లెట్లపై ఆసక్తికర అధ్యయనం.. అవి మనకు సరిపోవట.. ఎందుకంటే..




మన జీర్ణవ్యవస్థలో ఉండే సూక్ష్మజీవులు ఆహారం, జీవనశైలి, తరతరాల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మారుతూ ఉంటాయి. అందుకే అందరికీ ఒకే రకమైన ప్రోబయోటిక్ ఉత్పత్తులు సమానంగా పనిచేస్తాయా అనే ప్రశ్న ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. దేశంలోని వివిధ గిరిజన సముదాయాల గట్ మైక్రోబయోమ్‌ను పరిశీలించిన తాజా పరిశోధనలో ఇప్పటివరకు గుర్తించని కొన్ని బ్యాక్టీరియా జాతులతోపాటు వందలాది స్థానిక బ్యాక్టీరియా స్ట్రెయిన్లు బయటపడటం ఈ అంశంపై కొత్త చర్చకు దారితీసింది. దేశంలోని కొన్ని గిరిజన సముదాయాలకు చెందిన ఆరోగ్యవంతుల గట్ మైక్రోబయోమ్‌ను పరిశోధకులు పరిశీలించారు. ఈ సముదాయాల్లో తరతరాలుగా కొనసాగుతున్న ఆహారపు అలవాట్లు ఒకదానికొకటి భిన్నంగా ఉన్నాయి. కొందరు ఎక్కువగా పాల ఉత్పత్తులు, సంపూర్ణ ధాన్యాలు తీసుకుంటుండగా, మరికొందరి ఆహార విధానాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఈ పరిశీలనలో ఆహారపు అలవాట్లకు, గట్‌లో నివసించే బ్యాక్టీరియా లక్షణాలకు మధ్య ఆసక్తికరమైన సంబంధం కనిపించింది.

## ఆహారాల్లో తేడాలే కారణం..

తరతరాలుగా కొనసాగుతున్న ఆహారపు అలవాట్లు గట్‌లోని బ్యాక్టీరియాపై ప్రత్యేకమైన ప్రభావాన్ని చూపుతున్నట్లు పరిశోధన సూచించింది. సాధారణంగా కనిపించే బిఫిడోబ్యాక్టీరియం అడోలెసెంటిస్ వంటి బ్యాక్టీరియాలోనూ పాశ్చాత్య దేశాల ప్రజల గట్ నమూనాల్లో అరుదుగా కనిపించే కార్బోహైడ్రేట్ ప్రాసెసింగ్ జన్యువులను గుర్తించారు. అంటే భారతీయుల సంప్రదాయ ఆహారంలో ఉండే కొన్ని పదార్థాలను జీర్ణం చేసుకోవడానికి ఇక్కడి గట్ బ్యాక్టీరియా కాలక్రమేణా ప్రత్యేకంగా అనుకూలించి ఉండే అవకాశం ఉంటుంది. బార్లీ, గోధుమలు, సంప్రదాయ పాల ఉత్పత్తులు వంటి ఆహార పదార్థాలను జీర్ణం చేసుకోవడంలో సహాయపడే కొన్ని ప్రత్యేక లక్షణాలు స్థానిక బ్యాక్టీరియాలో కనిపించినట్లు పరిశోధన వెల్లడించింది. దీని ద్వారా మనం తీసుకునే ఆహారం కేవలం మన శరీరాన్నే కాకుండా, మన గట్‌లో నివసించే సూక్ష్మజీవుల సముదాయాన్ని కూడా ప్రభావితం చేస్తుందని అర్థమవుతోంది. ఇప్పటివరకు మార్కెట్లో లభించే అనేక ప్రోబయోటిక్ ఉత్పత్తుల్లో యూరప్, ఉత్తర అమెరికా వంటి పాశ్చాత్య ప్రాంతాల ప్రజల్లో గుర్తించిన బ్యాక్టీరియా స్ట్రెయిన్లను ఉపయోగిస్తున్నారు. మంచి బ్యాక్టీరియాగా పరిగణించే ఒక స్ట్రెయిన్ ఎక్కడి వ్యక్తి గట్‌లోకి వెళ్లినా ఒకే విధంగా పనిచేస్తుందనే ఆలోచన దీనికి కారణం. అయితే తాజా పరిశోధన ఈ విధానాన్ని మరోసారి ఆలోచించాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

## ప్రోబయోటిక్స్ ఆపేయాలా..

ఒక నిర్దిష్ట ఆహార విధానానికి, గట్ మైక్రోబయోమ్‌కు అనుగుణంగా అభివృద్ధి చెందిన బ్యాక్టీరియా మరో రకమైన ఆహారపు అలవాట్లు ఉన్న వ్యక్తి గట్‌లోకి వెళ్లినప్పుడు అదే స్థాయిలో స్థిరపడవు. అలాగే అక్కడ ఉన్న సూక్ష్మజీవుల సముదాయంతో కలిసి అదే విధంగా పనిచేయవు. అందువల్ల ఒకే రకమైన ప్రోబయోటిక్ అందరికీ సమాన ప్రయోజనం ఇస్తుందనే భావనను పరిశోధన ప్రశ్నిస్తోంది. అయితే దీనర్థం మార్కెట్లో లభించే ప్రోబయోటిక్స్ అన్నింటినీ వెంటనే ఆపేయాలని కాదు. ప్రోబయోటిక్స్ అనే భావనను తిరస్కరించడం కంటే, ఏ బ్యాక్టీరియా స్ట్రెయిన్ ఎవరికి, ఏ ఆహార విధానం ఉన్న వ్యక్తులకు, ఏ గట్ మైక్రోబయోమ్ నేపథ్యంలో ఉపయోగపడుతుందనే అంశంపై మరింత పరిశోధన అవసరమని ఈ పరిశోధన సూచిస్తోంది. భారతీయుల గట్‌కు అనుగుణంగా స్థానిక బ్యాక్టీరియా స్ట్రెయిన్లను గుర్తించి, వాటిపై పరిశోధనలు చేసి, అవసరమైన పరీక్షలు నిర్వహించి ప్రోబయోటిక్ ఉత్పత్తులను అభివృద్ధి చేసే అవకాశం భవిష్యత్తులో పెరుగుతుంది. ముఖ్యంగా భారతీయుల సంప్రదాయ ఆహార విధానాలు, స్థానిక ఆహార పదార్థాలు, గట్‌లో ఇప్పటికే ఉన్న సూక్ష్మజీవుల సముదాయాన్ని పరిగణనలోకి తీసుకుని రూపొందించే విధానాలు మరింత ఉపయోగకరంగా ఉంటాయనే ఆలోచనకు ఈ పరిశోధన బలం చేకూరుస్తోంది.

## ఒక్క ట్యాబ్లెట్ కీలకం కాదు..

గట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఒక్క ప్రోబయోటిక్ సప్లిమెంట్‌పైనే ఆధారపడాల్సిన అవసరం లేదని కూడా ఈ అంశం గుర్తుచేస్తోంది. వైవిధ్యమైన, పీచు పదార్థాలు అధికంగా ఉండే సంప్రదాయ ఆహారాన్ని తీసుకోవడం గట్‌లోని సూక్ష్మజీవుల వైవిధ్యానికి అనుకూలంగా ఉంటుంది. ఒక నిర్దిష్ట ప్రోబయోటిక్‌ను కేవలం ప్రకటనలు లేదా మార్కెటింగ్ ఆధారంగా ఎంచుకోవడం కంటే, అవసరం ఉంటే వైద్య నిపుణుల సలహాతో తీసుకోవడం మంచిది. దేశంలోని గిరిజన సముదాయాల గట్ మైక్రోబయోమ్‌పై జరిగిన ఈ పరిశోధన దేశంలో ఇప్పటివరకు పెద్దగా గుర్తించని సూక్ష్మజీవుల వైవిధ్యాన్ని వెలుగులోకి తీసుకు వచ్చింది. భవిష్యత్తులో మరిన్ని స్థానిక బ్యాక్టీరియా స్ట్రెయిన్లపై పరిశోధనలు జరిగితే భారతీయుల ఆహార విధానం, గట్ మైక్రోబయోమ్‌కు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించిన ప్రోబయోటిక్స్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. అంటే విదేశాల్లో అభివృద్ధి చేసిన ఒకే రకమైన ప్రోబయోటిక్ అందరికీ సరిపోతుందా అనే ప్రశ్నకు బదులుగా, వ్యక్తి ఆహారం, గట్ మైక్రోబయో మ్‌కు అనుగుణంగా సరైన బ్యాక్టీరియాను ఎంచుకోవడంపై భవిష్యత్తు పరిశోధనలు దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది.

# విటమిన్ బి12 లోపంతో ఆందోళన పెరుగుతుందా ? నిపుణులు ఏం చెబుతున్నారంటే..

ఆందోళన, చిరాకు, అలసట వంటి సమస్యలకు ఒత్తిడి లేదా మానసిక ఆరోగ్య పరిస్థితులే కారణమని చాలామంది భావిస్తారు. అయితే శరీరంలో కొన్ని ముఖ్యమైన పోషకాలు లోపించినా ఇలాంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంగుంది. ముఖ్యంగా విటమిన్ బి12 లోపం మెదడు పనితీరు, నాడీ వ్యవస్థ, మానసిక స్థితిపై ప్రభావం చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బి12 స్థాయిలు తగ్గడం వల్ల ఆందోళనను పోలిన లక్షణాలు కూడా కనిపిస్తాయి. అయితే ప్రతి వ్యక్తిలో దీని ప్రభావం ఒకేలా ఉండదు. విటమిన్ బి12 నాడులు సక్రమంగా పనిచేయడానికి, మెదడు మధ్య సమాచార మార్పిడికి అవసరమైన న్యూరోట్రాన్స్‌మిటర్ల తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల శరీరంలో బి12 తగినంతగా లేకపోతే ఆందోళన, చిరాకు, భయాందోళన, మానసిక స్థితిలో మార్పులు, తక్కువ ఉత్సాహం వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంటుంది. విటమిన్ బి12ని కోబాలమిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మెదడు పనితీరు, నాడుల ఆరోగ్యం, ఎర్ర రక్త కణాల తయారీ, డీఎన్ఏ నిర్మాణం వంటి అనేక ముఖ్యమైన ప్రక్రియలకు ఇది అవసరం. శరీరం తగినంత బి12ను స్వయంగా తయారు చేసుకోలేకపోవడంతో ఆహారం ద్వారా పొందాలి. చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు, చికెన్, మాంసం వంటి వాటిలో విటమిన్ బి12 లభిస్తుంది.

## నాడీ వ్యవస్థ ఆరోగ్యానికి..

నాడీ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటంలో విటమిన్ బి12కి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. నరాలపై ఉండే మైలిన్ అనే రక్షణ పొరను నిర్వహించడంలో ఇది సహాయపడుతుంది. ఈ రక్షణ పొర సరిగ్గా ఉంటే మెదడు, వెన్నుపాము, శరీరంలోని ఇతర భాగాల మధ్య విద్యుత్ సంకేతాలు సక్రమంగా ప్రసారం అవుతాయి. బి12 లోపం ఏర్పడినప్పుడు నాడీ వ్యవస్థ పనితీరు దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఎర్ర రక్త కణాల తయారీలోనూ బి12 కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపిస్తే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి ప్రభావితమై మెగాలోబ్లాస్టిక్ అనీమియా వంటి సమస్యలు ఏర్పడతాయి. దాంతో శరీరానికి ఆక్సిజన్ సరఫరా సరిగా జరగక అలసట, బలహీనత, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మెదడు ఆరోగ్యానికి కూడా బి12 అవసరం. ఈ విటమిన్ స్థాయిలు చాలా తక్కువగా ఉన్నప్పుడు జ్ఞాపకశక్తి తగ్గడం, ఆలోచనా సామర్థ్యంలో మార్పులు, మెదడు మబ్బుగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన లోపం ఉన్నప్పుడు మరింత తీవ్రమైన నాడీ సంబంధిత సమస్యలు కూడా ఏర్పడే అవకాశం ఉంటుంది.

## ఆందోళన పెరుగుతుందా..

విటమిన్ బి12 లోపం ఆందోళన లక్షణాలను పెంచడానికి ఒక కారణం అవుతుందని చెబుతున్నారు. శరీరంలో బి12 తక్కువగా ఉన్నప్పుడు మెదడు పనితీరుకు అవసరమైన కొన్ని రసాయన ప్రక్రియలు ప్రభావితమవుతాయి. ముఖ్యంగా హోమోసిస్టీన్ అనే పదార్థాన్ని మెథియోనిన్‌గా మార్చే ప్రక్రియలో బి12 అవసరం. ఈ ప్రక్రియ మెదడు పనితీరు, మానసిక స్థితి నియంత్రణకు సంబంధించిన జీవరసాయన చర్యల్లో భాగం. బి12 లోపం వల్ల అలసట, బలహీనత, మెదడు మబ్బుగా అనిపించడం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇవి రోజువారీ పనితీరుపై ప్రభావం చూపడంతో కొందరిలో ఆందోళన మరింత ఎక్కువగా అనిపించే అవకాశం ఉంటుంది. అలాగే నాడీ వ్యవస్థ పనితీరు దెబ్బతినడం వల్ల చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, గుండె వేగంగా కొట్టుకోవడం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి కొన్నిసార్లు పానిక్ అటాక్ లక్షణాలను పోలి ఉంటాయి.

## ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..

విటమిన్ బి12 లోపం ఉన్నప్పుడు శారీరక లక్షణాలతోపాటు నాడీ సంబంధిత లక్షణాలు కూడా కనిపిస్తాయి. తీవ్రమైన అలసట, బలహీనత, చర్మం పాలిపోయినట్లు కనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం వంటి సమస్యలు వస్తాయి. చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, సమతుల్యత కోల్పోవడం, జ్ఞాపకశక్తి సమస్యలు, మెదడు మబ్బుగా అనిపించడం వంటి నాడీ సంబంధిత లక్షణాలు కూడా కనిపించే అవకాశం ఉంటుంది. మానసిక ఆరోగ్యానికి సంబంధించి ఆందోళన, చిరాకు, డిప్రెషన్, మూడ్‌లో మార్పులు, ఏకాగ్రత లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఇలాంటి లక్షణాలు కనిపించిన ప్రతిసారీ బి12 లోపమే కారణమని భావించకూడదు. ఆందోళనకు అనేక ఇతర కారణాలు కూడా ఉంటాయి. కొంతమందిలో విటమిన్ బి12 లోపం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పూర్తిగా శాకాహార లేదా వేగన్ ఆహారం తీసుకునేవారిలో బి12 లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. సహజంగా బి12 లభించే మొక్కల ఆధారిత ఆహార పదార్థాలు చాలా తక్కువగా ఉండటం ఇందుకు ఒక కారణం. వయసు పెరిగే కొద్దీ బి12 శోషణ తగ్గే అవకాశం ఉన్నందున వృద్ధుల్లోనూ లోపం కనిపిస్తుంది.

## జీర్ణ వ్యవస్థ సమస్యలు ఉంటే..

జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలోనూ ఆహారం నుంచి బి12 శరీరంలోకి శోషించుకోవడం తగ్గుతుంది. అలాగే మెట్‌ఫార్మిన్, ప్రోటాన్ పంప్ ఇన్హిబిటర్స్ వంటి కొన్ని మందులను దీర్ఘకాలం ఉపయోగించే వారు కూడా బి12 స్థాయిలపై వైద్యుల సలహా తీసుకోవాల్సి ఉంటుంది. బి12 లోపం ఉన్నవారికి లోపాన్ని సరిచేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. అయితే బి12 స్థాయిలు సాధారణంగా ఉన్న ప్రతి ఒక్కరూ అదనంగా బి12 సప్లిమెంట్లు తీసుకోవాల్సిన అవసరం లేదు. సాధారణ బి12 స్థాయిలు ఉన్నవారిలో కేవలం సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా ఆందోళన గణనీయంగా తగ్గుతుంది. ఎప్పటికప్పుడు లేదా నిరంతరం ఆందోళనగా అనిపించడం, కారణం తెలియని తీవ్రమైన అలసట, చేతులు లేదా కాళ్లలో తిమ్మిర్లు, జ్ఞాపకశక్తి సమస్యలు, సమతుల్యతలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఉంటే విటమిన్ బి12 స్థాయిలను పరీక్షించుకోవడం గురించి వైద్యుడిని సంప్రదించవచ్చు. ముఖ్యంగా దీర్ఘకాలంగా శాకాహార లేదా వేగన్ ఆహారం తీసుకునేవారు బి12 స్థాయిలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

## వైద్య పరీక్షలు అవసరం..

విటమిన్ బి12 లోపం కొన్ని సందర్భాల్లో ఆందోళనను పోలిన లక్షణాలకు లేదా నాడీ సంబంధిత సమస్యలకు కారణం అవుతుంది. అయితే ఆందోళనకు బి12 లోపమే ఏకైక కారణమని చెప్పలేం. లక్షణాలను బట్టి సరైన వైద్య పరీక్షలు చేయించుకుని అసలు కారణాన్ని గుర్తించడం చాలా ముఖ్యం. బి12 లోపం నిర్ధారణ అయితే వైద్యుల సూచన మేరకు ఆహారం లేదా సప్లిమెంట్ల ద్వారా దాన్ని సరిచేసుకోవాలి.




# భోజనం చేశాక పండ్లను తినాలా.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..?

భోజనం తర్వాత పండ్లు తినడం ఆరోగ్యకరమైన అలవాటుగా చాలామంది భావిస్తారు. ముఖ్యంగా మామిడి, యాపిల్, బొప్పాయి వంటి పండ్లను భోజనం అనంతరం స్వీట్లకు ప్రత్యామ్నాయంగా తీసుకోవడం సాధారణం. అయితే భోజనం చేసిన వెంటనే పండ్లు తింటే అవి కడుపులో పులిసిపోయి గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలకు దారితీస్తాయనే వాదనలు తరచూ వినిపిస్తుంటాయి. అయితే ఈ వాదనల్లో వాస్తవం ఎంత? నిజంగా పండ్లను ఎప్పుడు తింటే మంచిది? నిపుణులు సూచనల ప్రకారం ఇలా ఉన్నాయి. భోజనం చేసిన వెంటనే పండ్లు తింటే అవి కడుపులో కుళ్లిపోతాయనే వాదనకు శాస్త్రీయ ఆధారం లేదు. మన కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ ఉంటుంది. దీని ఆమ్లత్వం కారణంగా కడుపులో పండ్లు బ్యాక్టీరియా ద్వారా పులిసిపోయే పరిస్థితి ఉండదు. అయితే పండ్లను కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు అధికంగా ఉన్న భోజనం తర్వాత తీసుకుంటే కడుపు ఖాళీ కావడానికి కొంత ఎక్కువ సమయం పడుతుంది. ఇది జీర్ణక్రియలో సహజమైన ప్రక్రియే తప్ప, ఏదైనా సమస్యకు సంకేతం కాదు.

## పీచు పదార్థంతో మేలు..

పండ్లలో ఉండే కరిగే పీచు పదార్థం, ముఖ్యంగా యాపిల్, సిట్రస్ పండ్లలో లభించే పెక్టిన్, కడుపు నుంచి ఆహారం బయటకు వెళ్లే వేగాన్ని కొంత తగ్గిస్తుంది. దీని వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. అలాగే ఆహారంలోని పోషకాలు శరీరంలోకి క్రమంగా శోషించేందుకు ఇది సహాయపడుతుంది. వేగంగా రక్తంలో చక్కెర పెరగకుండా కూడా పీచు కొంతవరకు సహకరిస్తుంది. అయితే భోజనంతోపాటు లేదా వెంటనే పండ్లు తినడం వల్ల ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన అనుభవం ఉండదు. ఖాళీ కడుపుతో పండ్లు తింటే వాటిలోని సహజ చక్కెరలు చిన్న ప్రేగులకు వేగంగా చేరుతాయి. భోజనం తర్వాత పండ్లు తింటే ప్రధాన ఆహారంలోని పీచు, ప్రోటీన్, కొవ్వు కారణంగా జీర్ణక్రియ కొంత నెమ్మదిస్తుంది. ఫలితంగా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటానికి ఇది సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయి విషయంలోనూ పండ్లను భోజనంతో కలిపి తీసుకోవడం కొందరికి ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా టైప్-2 మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారు పండ్లను ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారంతో కలిపి తీసుకుంటే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా కొంత నియంత్రణలో ఉండే అవకాశం ఉంటుంది. అయితే వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి ఆహార ఎంపికలు మారుతాయి.

## సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉంటే..

మరోవైపు సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి మాత్రం భోజనం చేసిన వెంటనే ఎక్కువ మొత్తంలో పండ్లు తినడం అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా పుచ్చకాయ, బేరి, ద్రాక్ష వంటి ఫ్రక్టోజ్ అధికంగా ఉండే పండ్లను ఇప్పటికే నిండుగా ఉన్న కడుపుపై ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే గ్యాస్, పొట్ట ఉబ్బరం, అసౌకర్యం వంటివి కనిపిస్తాయి. ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (IBS) ఉన్నవారిలో ఈ సమస్య మరింత స్పష్టంగా ఉంటుంది. భోజనంతో పాటు పండ్లు తీసుకోవడం వల్ల మరో ప్రయోజనం కూడా ఉంటుంది. విటమిన్ సి అధికంగా ఉండే నారింజ, జామ, కివీ వంటి పండ్లు పప్పులు, పాలకూర, సంపూర్ణ ధాన్యాల్లో ఉండే మొక్కల ఆధారిత ఇనుము శరీరంలో శోషించేందుకు సహాయపడతాయి. అందువల్ల కొన్ని సందర్భాల్లో ప్రధాన భోజనంతో పండ్లు తీసుకోవడం పోషకాల శోషణకు ఉపయోగకరంగా ఉంటుంది. పండ్లు తినడానికి ఒకే ఒక్క ఉత్తమ సమయం అంటూ కచ్చితమైన నియమం లేదు. పండ్లను ఎప్పుడు తింటున్నామన్న



దానికంటే రోజువారీ ఆహారంలో వాటిని తగిన పరిమాణంలో చేర్చుకోవడం ముఖ్యం. భోజనం తర్వాత పండ్లు తిన్నప్పుడు బరువుగా లేదా పొట్ట ఉబ్బరంగా అనిపిస్తే, వాటిని భోజనం తర్వాత ఒకటి నుంచి రెండు గంటల విరామంతో తీసుకోవచ్చు. ఉదయం 11 గంటల సమయంలో లేదా సాయంత్రం 4 గంటల సమయంలో చిరుతిండిగా తీసుకోవడం కూడా ఒక ఎంపిక.

## ఏ సమయంలో తినాలి..

పండ్లను ఎక్కువ పరిమాణంలో ఒకేసారి తినకుండా తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. ఉదాహరణకు చిన్న యాపిల్ లేదా కొద్దిగా బెర్రీలు సరిపోతాయి. ముఖ్యంగా అధిక కేలరీల భోజనం చేసిన వెంటనే పెద్ద గిన్నె నిండా పండ్లు తినడం అవసరం లేదు. పండ్ల రసాల కంటే సంపూర్ణ పండ్లకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. పండ్లను రసంగా మార్చినప్పుడు పీచు పదార్థంలో కొంత భాగం తొలగిపోతుంది. దీంతో సహజ చక్కెరలు శరీరంలోకి వేగంగా చేరే అవకాశం ఉంటుంది. సంపూర్ణ పండ్లలోని పీచు జీర్ణక్రియను నియంత్రించడంలో, రక్తంలో చక్కెర వేగంగా పెరగకుండా చూడడంలో సహాయపడుతుంది. గ్యాస్ట్రో-ఈసోఫేజియల్ రిఫ్లక్స్ (+జు-ణ) సమస్య ఉన్నవారు కూడా పండ్ల ఎంపిక, సమయంపై కొంత జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా నారింజ, నిమ్మ వంటి సిట్రస్ పండ్లు తీసుకోవడం వల్ల కొందరిలో యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలు పెరిగే అవకాశం ఉంటుంది. ఆరోగ్యంగా ఉన్న చాలా మందికి భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం హానికరం కాదు. పండ్లు కడుపులో కుళ్లిపోవడం లేదా పులిసిపోవడం వల్ల జీర్ణక్రియ దెబ్బతింటుందనే వాదనకు ఆధారం లేదు. అయితే సున్నితమైన జీర్ణవ్యవస్థ, తరచూ పొట్ట ఉబ్బరం వంటి సమస్యలు ఉన్నవారు భోజనం తర్వాత ఒకటి నుంచి రెండు గంటల విరామంతో పండ్లు తీసుకోవడం ద్వారా అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు. చివరికి పండ్లను ఏ సమయంలో తింటున్నామన్న దానికంటే, వాటిని సరైన పరిమాణంలో, సంపూర్ణ రూపంలో తీసుకోవడం, మన శరీరం ఎలా స్పందిస్తుందో గమనించడం మరింత ముఖ్యమైన విషయమని నిపుణులు చెబుతున్నారు.

# అభిషేక్ శర్మ కాదు.. వైభవ్ సూర్యవంశీకి సరైన ఓపెనింగ్ జోడి అతడే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగి భారత జాతీయ జట్టులోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. జూన్‌లో ఇంగ్లాండ్‌పై అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటికీ, ఆ తర్వాత జరిగిన జింబాబ్వే పర్యటనలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో తన ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పాడు. ఇప్పటివరకు తాను ఆడిన 6 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనూ అభిషేక్ శర్మతో కలిసే ఓపెనింగ్ చేశాడు. కానీ, సెప్టెంబర్ 13వ తేదీన ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగబోయే మ్యాచ్ ద్వారా వైభవ్ భారత్‌లో తన మొదటి మ్యాచ్ ఆడబోతున్న వేళ, ఓపెనింగ్ జోడీలో మార్పులు చేయాలని మాజీ వికెట్ కీపర్ దీప్ దాస్‌గుప్తా టీమిండియా మేనేజ్‌మెంట్‌కు కీలక సూచన చేశాడు.

**సంజూ శాంసన్ - వైభవ్ కాంబినేషన్ అదుర్స్:**

భారత టీ20 జట్టులో ప్రస్తుతం అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్‌లతో పాటు ఇషాన్ కిషన్ రూపంలో నలుగురు ఓపెనింగ్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన దాస్‌గుప్తా, ఇప్పటివరకు అభిషేక్ - వైభవ్, అభిషేక్ - సంజు కాంబినేషన్లను మాత్రమే చూశాం, ఇంకా సంజు - వైభవ్ జోడీని పరీక్షించలేదని పేర్కొన్నాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌లో సంజు శాంసన్‌ను వైభవ్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించేలా చేస్తే ఈ కాంబినేషన్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో క్లారిటీ వస్తుందని అభిప్రాయపడ్డాడు.

**అభిషేక్‌ను పక్కన పెట్టడం కాదు:**

ఈ సరికొత్త కాంబినేషన్ సూచనపై వివరణ ఇస్తూ, అభిషేక్ శర్మను జట్టు నుంచి తొలగించాలని తాను అనడం లేదని దాస్‌గుప్తా స్పష్టం చేశాడు.ం

రాబోయే టీ20 ప్రపంచకప్‌కు ముందు అందుబాటులో ఉన్న ప్రతి ఆటగాడికి, అన్ని కాంబినేషన్లకు తగినంత అవకాశం ఇవ్వడమే ప్రధాన లక్ష్యం.. మెగా టోర్నీకి ముందు జట్టుకు ఏ జోడీ బాగా సెట్ అవుతుందో అర్థం చేసుకోవడానికి, ఆటగాళ్లకు తగినంత మ్యాచ్ టైమ్ ఇవ్వడానికి ఇలాంటి ప్రయోగాలు ఎంతగానో ఉపయోగపడతాయని వెల్లడించాడు.

**రైట్ - లెఫ్ట్ కాంబినేషన్ అడ్వాంటేజ్:**

మరోవైపు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ ముగ్గురూ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు కావడం గమనార్హం. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన సంజు శాంసన్‌ను ఓపెనర్‌గా పంపడంతో జట్టుకు రైట్ - లెఫ్ట్ ఓపెనింగ్ కాంబినేషన్ అడ్వాంటేజ్ కూడా దక్కుతుందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మేనేజ్‌మెంట్ జింబాబ్వే సిరీస్ హీరో వైభవ్ పక్కన సంజు శాంసన్‌ను దించుతుందా లేక పాత ఓపెనింగ్ జోడీకే ప్రాధాన్యత ఇస్తుందా అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది.

# నేడు భారత్--పాక్ మహిళల క్రికెట్ సమరం.. ఎప్పుడు, ఎక్కడ చూడాలంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ఆసియా కప్ 2026లో భారత్--పాకిస్థాన్ జట్ల మధ్య ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 5న దుబాయ్ వేదికగా ఈ హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే సెమీఫైనల్ బెర్త్ ఖరారు చేసుకున్న భారత జట్టు.. గ్రూప్ దశను మరో విజయంతో ముగించాలని పట్టుదలగా ఉంది.

**హాంకాంగ్‌పై భారీ విజయం**

భారత్ తన గత మ్యాచ్‌లో హాంకాంగ్‌ను 137 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 193 పరుగులు చేసింది. స్మృతి మంధాన 124 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా.. అనంతరం భారత బౌలర్లు హాంకాంగ్ బ్యాటింగ్‌ను కేవలం 56 పరుగులకే కట్టడి చేశారు. దీప్తి శర్మ మూడు వికెట్లు తీసుకోగా, శ్రీ చరణి, నందిని శర్మ, ప్రీతికా రావల్ రెండేసి వికెట్లతో రాణించారు.

**భారత్-పాక్ మ్యాచ్ వివరాలు**

తేదీ: సెప్టెంబర్ 5, శనివారం
వేదిక: దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం
మ్యాచ్ ప్రారంభం: రాత్రి 8:00 గంటలకు (భారత కాలమానం)
టాస్: రాత్రి 7:30 గంటలకు
టీవీలో: సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్
ఆన్‌లైన్‌లో: సోనీ లివ్

మహిళల ఆసియా కప్ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతున్నాయి. భారత్--పాకిస్థాన్ పోరును కూడా సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీ లివ్‌లో ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

**సెమీఫైనల్‌కు ముందు కీలక మ్యాచ్**

భారత్ ఇప్పటికే నాకౌట్ దశకు చేరుకోవడంతో ఈ మ్యాచ్ ఫలితం కంటే సెమీఫైనల్‌కు ముందు జట్టు కూర్పు, ఆటగాళ్ల ఫామ్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉంది. స్మృతి మంధాన, షెఫాలీ వర్మ వంటి బ్యాటర్లు మంచి టచ్‌లో ఉండటం టీమిండియాకు సానుకూల అంశంగా మారింది. మరోవైపు పాకిస్థాన్ కూడా భారత్‌కు గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. దీంతో శనివారం రాత్రి జరిగే దాయాదుల పోరుపై క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు సిరాజ్, పడిక్కల్.. సౌత్ జోన్ జట్టులో చోటు!



**హైదరాబాద్ పెన్ పవర్:** దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరుకు భారత స్టార్ క్రికెటర్లు మహ్మద్ సిరాజ్, దేవదత్ పడిక్కల్ సిద్ధమయ్యారు. సెప్టెంబర్ 6 నుంచి ఈస్ట్ జోన్‌తో జరగనున్న ఫైనల్ కోసం సౌత్ జోన్ జట్టులో వీరిద్దరికీ చోటు దక్కింది. ఇటీవల శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లోనూ ఇద్దరూ భారత్ తరఫున ఆడారు. ఈ సిరీస్‌ను భారత్ 1-0తో గెలుచుకుంది.శ్రీలంక సిరీస్‌లో పడిక్కల్ అద్భుతంగా రాణించాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 328 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. మరోవైపు సిరాజ్ రెండు టెస్టుల్లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. అయితే దులీప్ ట్రోఫీ ఫైనల్ కోసం వీరిద్దరూ సౌత్ జోన్ జట్టులో ఎవరిని భర్తీ చేస్తారన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు.టీ20 జట్టులో రెగ్యులర్‌గా ఉంటున్న వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ కూడా ఫైనల్‌లో ఆడే అవకాశం ఉందని సమాచారం. సెప్టెంబర్ 10న దులీప్ ట్రోఫీ ఫైనల్ ముగియనుండగా.. సెప్టెంబర్ 13 నుంచి ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. అయినా ఫైనల్‌లో ఆడేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తిలక్ ఇప్పటికే చెప్పాడు. నార్త్ జోన్‌తో సెమీఫైనల్లో తిలక్ తొలి ఇన్నింగ్స్‌లో 116 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులతో ఆకట్టుకున్నాడు. సౌత్ జోన్ సెమీఫైనల్లో నార్త్‌ను 181 పరుగుల ఛేదనలో ఓడించింది. మరోవైపు ఈస్ట్ జోన్ 159 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి డిఫెండింగ్ ఛాంపియన్ సెంట్రల్ జోన్‌ను ఫైనల్ రేసు నుంచి తప్పించింది. ఇషాన్, సూర్యవంశీ ఆడకపోతే ఈస్ట్ జోన్ కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాల్సి ఉంటుంది. బెంగాల్‌కు చాలాకాలంగా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అభిమన్యు ఈశ్వరన్‌కు ఆ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

# యశ్ ఈసారి వెళ్లేది ఏ పరిశ్రమకి!

-కేజీఎఫ్- ఫ్రాంచైజ్‌తో కన్నడ చిత్ర పరిశ్రమ సరిహద్దులు దాటి పాన్-ఇండియా స్థాయిలో తిరుగులేని క్రేజ్‌ను సంపాదించుకున్నారు రాకింగ్ స్టార్ యశ్. ఒక్క సినిమాతో గ్లోబల్ గుర్తింపు తెచ్చుకున్న యశ్ ప్రతీ ప్రాజెక్ట్‌ను వ్యూహాత్మకంగా ఎంచుకుంటున్నారు. కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేసిన -కేజీఎఫ్- ప్రభంజనం అనంతరం .. మలయాళ పరిశ్రమకు చెందిన ప్రతిభావంతమైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో కలిసి -టాక్సిక్- చిత్రాన్ని పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. ఇటీవలే భారీ అంచనాల మధ్య విడుదలైందీ చిత్రం. ఇలా విభిన్న పరిశ్రమల ట్యాలెంట్ తో ముందుకు సాగుతున్న యశ్ తదుపరి చిత్రం కోసం ఏ పరిశ్రమ వైపు అడుగులు వేస్తారనేది ఆసక్తికరం.



యశ్ ప్రయాణాన్ని పరిశీలిస్తే ఆయన కేవలం ఒకే పరిశ్రమకు ఫార్ములాకు కట్టుబడి ఉండటం లేదని స్పష్టమవుతోంది. కన్నడ డైరెక్టర్‌తో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన యశ్ ఆ తర్వాత కేరళకు చెందిన ఆఫ్-బీట్ .. కంటెంట్-డ్రివెన్ ఫిల్మ్ మేకర్ గీతూ మోహన్‌దాస్‌ను ఎంచుకుని ఆశ్చర్యపరిచారు. ఈ ప్రయోగం ఆయన మేకింగ్‌లో .. కథల ఎంపికలో సరికొత్త కోణాన్ని ఆవిష్కరించింది. విభిన్న చిత్ర పరిశ్రమలలోని ప్రతిభను ఉపయోగిస్తూ గ్లోబల్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడమే లక్ష్యంగా యశ్ ప్రణాళికలు సాగుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే యశ్ తదుపరి చిత్రం ఏ ఇండస్ట్రీకి చెందిన దర్శకుడితో ఉండబోతోందనే దానిపై చర్చ నడుస్తోంది. ప్రస్తుతం





కోలీవుడ్ ..టాలీవుడ్ పరిశ్రమలకు చెందిన పలువురు అగ్ర దర్శకులు ఆయనతో సినిమాలు చేసేందుకు క్యూలో ఉన్నారని తెలిసింది. తమిళ పరిశ్రమలోని భారీ యాక్షన్ యూనివర్స్ సృష్టించే విజనరీ దర్శకులు, టాలీవుడ్‌లోని లార్జర్ ద్యాన్ లైఫ్ కాన్సెప్ట్‌లను తెరకెక్కించే స్టార్ డైరెక్టర్లు యశ్ కోసం పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌లను సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

ముఖ్యంగా టాలీవుడ్ మాస్ .. హై-వోల్టేజ్ డ్రామాలకు పెట్టింది పేరు . కోలీవుడ్ గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే .. స్టైలిష్ ప్రెజెంటేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుంది. యశ్ కున్న మాస్ ఇమేజ్‌కు టాలీవుడ్ దర్శకుడి విజన్ తోడైతే బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. కోలీవుడ్ లో ఉన్న టాలెంటెడ్ మేకర్స్‌తో జతకడితే యశ్ మార్కెట్ మరింత విస్తరించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండింటిలో యశ్ ఎవరికి ఓటు వేస్తారనేది ఆసక్తికరం. చివరిగతా ఉత్తరాది, దక్షిణాది సరిహద్దులను చెరిపేస్తూ ప్రతీ భాషలోని అత్యుత్తమ సాంకేతిక నిపుణులను, దర్శకులను ఒకే వేదికపైకి తెచ్చేలా యశ్ వ్యూహం కనిపిస్తోంది. అందుకే యశ్ తదుపరి ఎంపిక కూడా ప్రతిష్టాత్మకంగా ఊహించని కాంబినేషన్‌లో ఉండే అవకాశం ఉందనే ప్రచారం బలపడుతోంది. దీనిపై పూర్తి క్లారిటీ రావాలంటే మరింత సమయం పడుతుంది. ప్రస్తుతం యశ్ బాలీవుడ్ లో తెరకెక్కుతోన్న -రామాయణం-లో రావణుడి పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న చిత్రం మొదటి భాగం దీపావళి కానుకగా రిలీజ్ అవుతుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965